


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 433 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 15 జూలై 2025 | వెల : 4/-


# రేషన్ కార్డు అంటే పేదవారి ఆత్మగౌరవం.. గుర్తింపు



- నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు
- పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదు
- పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వ పెద్దలు చేయలేదు
- బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదు.. బెల్ట్ షాపులు తెరిచారు
- ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది

నల్గొండ

బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వ పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, రూ.34.20 కోట్ల విలువైన పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వలేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేదవారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన 18 నెలల కాలంలోనే రూ. 6,500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం - మిగతా3లో



## విభేదాలు.. వివాదాలుగా మారకూడదు

- భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ సూచన
- దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది
- బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి

## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా తెలంగాణ



- రామోజీ ఫిల్మ్‌సిటీ.. తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా
- "రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం
- రామోజీరావు ఫిల్మ్‌సిటీని అద్భుతంగా నిర్మించారు
- నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు
- రామోజీ ఫిల్మ్‌సిటీ.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో.
- 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం

హైదరాబాద్

రామాయణం, మహాభారతం మన జీవితాల్లో భాగమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రామోజీ ఫిల్మ్‌సిటీలో 'శ్రీమద్భాగవతం–పార్ట్1' చిత్రీకరణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. సాగర్ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ దీన్ని రూపొందిస్తోంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "రామోజీ ఫిల్మ్‌సిటీలో శ్రీమద్భాగవతం చిత్రీకరణ రాష్ట్రానికి గర్వకారణం. రామోజీరావు ఫిల్మ్‌సిటీని అద్భుతంగా నిర్మించారు. నేను యూనివర్సల్ స్టూడియో చూడలేదు. రామోజీ ఫిల్మ్‌సిటీ.. దేశంలోనే ప్రత్యేకమైన స్టూడియో. ఇది తెలంగాణలో ఉందని చెప్పేందుకు గర్విస్తున్నా. శ్రీమద్భాగవతం సినిమా - మిగతా3లో



## కాంగ్రెస్ పార్టీ బీసీల చాంపియన్

- గుడ్డుకు వెంట్రుక కట్టే పని పెట్టుకోవద్దని బీజేపీ నేతలకు విజ్ఞప్తి
- ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలకు మంత్రి పొన్నం కౌంటర్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ముందుకు వెళ్తాం
- రాష్ట్రానికి కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆయనే ఆపుతున్నారు

3



## నేరాల రాజధానిగా బిహార్

- నిరుద్యోగ యువత హత్యలు చేస్తూ గూండాలుగా మారుతుంటే.. సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం తన కుర్చీని కాపాడుకునేందుకే తాపత్రయపడుతున్నారు
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



## బీసీలకు కాంగ్రెస్ అన్యాయం..

- తెలంగాణలో తాము అధికారంలోకి రావడం ఖాయం
- బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు
- కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనే
- తమ కార్యకర్తల కళ త్వరలో నెరవేరబోతుంది


నల్లగొండ

అర్హత ఉన్న అందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కార్యకర్తలకే రేషన్ కార్డులు ఇస్తున్నారని.. మిగతా వారి పరిస్థితి ఏమిటనీ ప్రశ్నించారు. రేషన్ బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తోందని స్పష్టం చేశారు. రేషన్ షాపుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఫొటో పెట్టాలని సూచించారు. - మిగతా3లో

## భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాముఖ్యతను పౌరులు అర్థం చేసుకోవాలి



- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- పౌరులు తమ వాక్ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలి
- 'తాము సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదు.. ప్రజలు తమంతట తామే బాధ్యత వహించాలి
- సుప్రీంకోర్టు, రాష్ట్రం (ప్రభుత్వం) ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు



## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు

- లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా
- హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్,

## వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి..



- మహమ్మారి వెంటాడుతుంది.. అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయి
- భవిష్యవాణి వినిపించిన స్వర్ణలత.,.
- జాగ్రత్తగా ఉండాలని భక్తులను హెచ్చరిక
- రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనది
- బాలబాలికలను మీరు విచ్చలవిడిగా వదిలేస్తున్నారు

సికింద్రాబాద్


సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి బోనాల జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు. ఈ ఏడాది వర్షాలు తప్పకుండా కురుస్తాయని, పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో మహమ్మారి వెంటాడుతుందని, అగ్నిప్రమాదాలు కూడా సంభవిస్తాయని తెలిపారు. జాగ్రత్తగా ఉండాలని భక్తులను హెచ్చరించారు. రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడే భారం తనదని చెప్పారు. బాలబాలికలను మీరు విచ్చలవిడిగా - మిగతా3లో

# భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాముఖ్యతను పౌరులు అర్థం చేసుకోవాలి



భావ ప్రకటనా స్వేచ్ఛపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. పౌరులు తమ వాక్ స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ విలువలను అర్థం చేసుకొని స్వీయ నియంత్రణ, సంయమనం పాటించాలని సూచించింది. సోషల్ మీడియాలో పెరుగుతున్న విభజన ధోరణులను నియంత్రించాలని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. 'తాము సెన్సార్‌షిప్ గురించి మాట్లాడటం లేదు. ప్రజలు తమంతట తామే బాధ్యత వహించాలి. తమ వ్యాఖ్యలతో సంయమనం పాటించాలి. సుప్రీంకోర్టు, రాష్ట్రం (ప్రభుత్వం) ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. అందువల్ల ప్రజలే స్వయంగా బాధ్యత తీసుకోవడం చాలా ముఖ్యం. సోషల్ మీడియా, సమాజంలో ఉద్రిక్తతలను వ్యాప్తి చేసే ఇతర వేదికలపై ఏమీ చెప్పొద్దు' అని కోర్టు పేర్కొంది. పౌరుల్లో సోదరభావ స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరాన్ని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. వేర్పాటువాద ఆలోచనలు వేగంగా వ్యాప్తి చెందుతున్న నేటికాలంలో పౌరులు ఆలోచనాత్మకంగా మాట్లాడాలని సూచించింది. విచారణ సందర్భంగా.. సర్వోన్నత న్యాయస్థానం 'మేం భావ ప్రకటనా స్వేచ్ఛకు వ్యతిరేకం కాదు. కానీ, రాజ్యాంగంలో దానిపై ఇప్పటికే సహేతుకమైన పరిమితులు ఉన్నాయి. ప్రజలు ఈ పరిమితులను పాటించాలి' అని చెప్పింది. సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన, రెచ్చగొట్టే పోస్టుల పై ఆందోళన వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌కు సంబంధించిన కేసును విచారిస్తున్న సమయంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛ, సమాజంలో సామరస్యాన్ని కొనసాగించే ప్రవర్తనా నియమావళిని రూపొందించవచ్చా? అని కోర్టు పరిశీలిస్తోంది. సోషల్ మీడియాలో హిందూ దేవతలపై అభ్యంతరకరమైన పోస్టులను పోస్ట్ చేసినందుకు తనపై దాఖలైన అనేక ఎఫ్ఐఆర్‌ల నుంచి ఉపశమనం కోరుతూ వజాహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తులు బీవీ నాగరత్న, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారిస్తున్నది. ఇంతకు ముందు జూన్ 23న వజాహత్ ఖాన్‌కు అరెస్టు నుంచి కోర్టు మధ్యంతర ఉపశమనం కల్పించింది. జులై 14 వరకు పొడిగించారు. తన పాత ట్వీట్ల కారణంగా అసోం, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో తనపై కేసులు నమోదయ్యాయని కోర్టుకు తెలిపారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠ పనోలిపై తాను గతంలో ఫిర్యాదు చేశానని.. ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పేర్కొన్నారు. వజాహత్ ఖాన్‌కు ఇచ్చిన అరెస్టు నుంచి మధ్యంతర ఉపశమనాన్ని తదుపరి విచారణ వరకు కోర్టు పొడిగించింది. అలాగే, స్వీయ నియంత్రణ, బాధ్యతతో పౌరులు భావ ప్రకటనా స్వేచ్ఛను ఎలా ఉపయోగించుకోవాలో అనే అంశంపై సహాయం చేయాలని సర్వోన్నత న్యాయస్థానం న్యాయవాదులను కోరింది.

# విభేదాలు.. వివాదాలుగా మారకూడదు



**బీజింగ్:** విభేదాలు ఎప్పుడూ వివాదాలుగా మారకూడదని, అలాగే పోటీ.. సంఘర్షణగా మారకూడదని భారత విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అన్నారు. చైనా పర్యటనలో ఉన్న ఆయన.. ఆ దేశ విదేశాంగశాఖ మంత్రి వాంగ్ యీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. టియాంజిన్ వేదికగా మంగళవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకోవాలని, మంచి ఫలితాలు రావాలని కోరుకున్నట్లు చెప్పారు. ఇరుదేశాల విదేశాంగశాఖ మంత్రుల సమావేశంలో జైశంకర్ మాట్లాడుతూ.. దూరదృష్టితో ఆలోచించి ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. "అక్టోబర్ 2024లో ఇరుదేశాల నేతల సమావేశం జరిగిన తర్వాత నుంచి ఇరుదేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో ముందుకు సాగుతున్నాయి. బాధ్యతాయుతంగా మన రెండు దేశాలు దానిని కొనసాగించాలి. ఇటీవల కాలంలో పలు అంతర్జాతీయ వేదికల్లో కలిసేందుకు, వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు అవకాశం లభించింది. ఇలా క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేసుకొని పరస్పరం చర్చించుకుంటే రెండు దేశాలకూ మేలు జరుగుతుందని భారత్ ఆశిస్తోంది. భారత్, చైనా మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి ఈ ఏడాదితో 75 ఏళు పూర్తవుతుంది. ఐదేళ్ల విరామం తర్వాత ప్రఖ్యాత మానసరోవర్ యాత్ర పునఃప్రారంభమైనందుకు సంతోషంగా ఉంది. ఈ విషయంలో చైనాకు కృతజ్ఞతలు చెబుతున్నా. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో గత 9 నెలల్లో కీలక పురోగతి సాధించాం. సరిహద్దు వెంబడి ఘర్షణ వాతావరణం లేకుండా చర్యలు తీసుకున్నాం. ద్వైపాక్షిక సంబంధాలు సజావుగా సాగుతున్నాయనడానికి ఇదే నిదర్శనం. ఉద్రిక్తతలను తగ్గించడంతో సహా సరిహద్దుకు సంబంధించిన ఇతర అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అర్థికంగా రెండు బలమైన దేశాలు కలిసి ముందుకు వెళ్తే.. త్వరితగతిన అభివృద్ధి సాధించేందుకు అవకాశం ఉంటుంది. భారత్, చైనా మధ్య స్థిరమైన సంబంధాలు ప్రపంచానికే మేలు చేస్తాయి." అని జై శంకర్ తెలిపారు. మంగళవారం జరగనున్న ఎస్‌సీవో సమావేశంలో ముఖ్యంగా తీవ్రవాదం, వేర్పాటువాదం, ఉగ్రవాదం అనే అంశాలపై చర్చించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్న కృతనిశ్చయంతో భారత్ ఉందని పునరుద్ఘాటించారు. విదేశాంగశాఖ మంత్రిగా ఇరుదేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత వాంగ్ యీ పైనా ఉందని జైశంకర్ తెలిపారు. నిర్మాణాత్మకమైన, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఎస్‌సీవోలో చర్చలు సాగుతాయని ఆశిస్తున్నట్టు చెప్పారు.

# నేటి నుంచి భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు.. వాషింగ్టన్‌కు ఇండియా టీమ్




భారత్-అమెరికా దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం సోమవారం నుంచి మరో విడత చర్చలు జరుగనున్నాయి. అమెరికాలోని వాషింగ్టన్ నగరంలో ఇవాళ చర్చలు మొదలు కానున్నాయి. ఇప్పటికే భారత వాణిజ్య శాఖ అధికారులతో కూడిన ఓ బృందం వాషింగ్టన్‌కు చేరుకుంది. ఈ టీమ్‌లో చీఫ్ నెగోషియేటర్‌గా వ్యవహరించే వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేష్ అగర్వాల్ మాత్రం బుధవారం తన బృందంతో కలువనున్నారు. సోమవారం నుంచి నాలుగు రోజులపాటు ఈ వాణిజ్య చర్చలు జరగనున్నాయి. గురువారం ముగియనున్నాయి. వ్యవసాయం, ఆటోమొబైల్ లాంటి రంగాల్లో నెలకొన్న చిక్కు ముడులను తొలగించుకోవడానికి ఇరు దేశాలకు చెందిన బృందాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా కూడా అదనపు టారిఫ్‌ల అమలును వాయిదా వేసింది. ఆగస్టు 1 వరకు పలు దేశాలకు గడువు పొడిగించింది. భారత్ ఈ చర్చల్లో పూర్తిస్థాయి ద్వైపాకిక్ష వాణిజ్య ఒప్పందం కోసం ప్రయత్నిస్తోంది. ఆగస్టు 1 నాటికి తొలి విడత డీల్‌ను కుదుర్చుకోవాలని, ఆ తర్వాత కూడా చర్చలను కొనసాగించి పూర్తిస్థాయి ఒప్పందానికి రావాలని ప్రయత్నిస్తోంది. భారత్ వ్యవసాయం, పాల ఉత్పత్తుల విషయంలో అమెరికాకు టారీఫ్‌లలో రాయితీలు ఇచ్చేందుకు సుముఖంగా లేదు. మరోవైపు 26 శాతం టారిఫ్‌లను అమెరికా తొలగించాలని బలంగా కోరుతోంది. అలాగే స్టీల్‌పై 50 శాతం, ఆటో సెక్టార్‌పై 25 శాతం పన్ను తొలగించాలని కోరుతోంది.

# చిక్కుల్లో షేక్ హసీనా కూతురు!




బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కూతురు డాక్టర్ సైమా వాజెద్ చిక్కుల్లో పడ్డారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌత్-ఈస్ట్ ఏషియా ప్రాంతానికి ఆమె రీజియనల్ డైరెక్టర్‌గా కొనసాగుతున్న సంగతి తెతలిసిందే. అయితే సొంత దేశంలో అవినీతి ఆరోపణలు వెల్లవెత్తడంతో.. డబ్ల్యూహెచ్‌వో ఆమెను నిరవధిక సెలవులపై పంపింది. ఇప్పటికే భారత్‌లో ఆశ్రయం పొందిన షేక్ హసీనాపై బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పలు అభియోగాలను నమోదు చేసింది. అయితే తాజాగా ఆమె తనయ సైమా వాజెద్‌పైనా అవినీతి కేసులు నమోదు చేసింది. దీంతో ఆమెను సెలవులపై పంపించిన డబ్ల్యూహెచ్‌వో.. సైమా స్థానంలో డాక్టర్ కాథరినా బూమీ ఇన్‌ఛార్జిగా కొనసాగుతారని వెల్లడించింది. అయితే ఆమె సెలవుల వ్యవహారంపై ప్రశ్న ఎదురుకాగా.. అదనంగా స్పందించేందుకు డబ్ల్యూహెచ్‌వో నిరాకరించింది. డబ్ల్యూహెచ్‌వో నిర్ణయంపై బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం స్పందించింది. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిసిన ఓ అధికారి.. ఆమెను శాశ్వతంగా తప్పించాలని ఐక్యరాజ్య సమితి విభాగానికి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంటే.. డబ్ల్యూహెచ్‌వో రీజీయనల్ ఆఫీస్ న్యూఢిల్లీలోనే ఉంది. కాథరినా జులై 15వ బాధ్యతలు స్వీకరిస్తారని సమాచారం. సైమా వాజెద్‌పై అధికార దుర్వినియోగం, ఫోర్జరీ, ఫ్రాడ్ కేసులను బంగ్లాదేశ్ యాంటీ కరప్షన్ కమిషన్ నమోదు చేసినట్లు తెలుస్తోంది. 1972 డిసెంబర్ 9న డా. ఎం.ఎ. వాజేద్ మియా (న్యూక్లియర్ సైంటిస్ట్), షేక్ హసీనా దంపతులకు సైమా వాజెద్ జన్మించారు. ఫ్లోరిడా(అమెరికా) బ్యారీ యూనివర్సిటీలో ఆమె సైకాలజీలో డిగ్రీ, పీజీ చేశారు. ఆర్గనైజేషనల్ లీడర్‌షిప్‌లో డాక్టరల్ చేశారు. స్కూల్ సైకాలజీలో స్పెషలిస్ట్ అయిన ఆమె.. ఆటిజం, మానసిక ఆరోగ్యంపై ఆమె చేసిన ప్రచారాలు అంతర్జాతీయ స్థాయిలో మార్పులకు దారితీశాయి. డబ్ల్యూహెచ్‌వో ఆమె నేతృత్వంలో మూడు తీర్మానాలకు ఆమోదం తెలిపింది. ఆమె భర్త ఖండకర్ మస్రూర్ హుస్సేన్ మితు. ఈయనది రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం. ఈ జంటకు నలుగురు పిల్లలు. అయితే వీళ్లు విడిపోయారంటూ ఆ మధ్య ప్రచారం జరిగినా.. అధికారికంగా ఇద్దరిలో ఎవరూ ఖండించకపోవడం గమనార్హం.

## నేరాల రాజధానిగా బిహార్



**పట్నా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ పార్టీలు విమర్శలకు పదును పెడుతున్నాయి. రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న వరుస హత్య ఘటనలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. 'దేశ నేరాల రాజధాని'గా బిహార్ మారిందని విమర్శించారు. నిరుద్యోగ యువత హత్యలు చేస్తూ గూండాలుగా మారుతుంటే.. సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం తన కుర్చీని కాపాడుకునేందుకే తాపత్రయపడుతున్నారని విమర్శించారు. మరోవైపు భాజపా మంత్రులు కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఈసారి ఓటు అనే ఆయుధాన్ని ప్రభుత్వాన్ని మార్చడానికి మాత్రమే కాకుండా.. బిహార్‌ను కాపాడేందుకు వినియోగించాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో ఆదివారం దారుణం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. పట్టపగలు ఓ లాయర్‌ని దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. అంతకుముందు ప్రముఖ వ్యాపారవేత్త గోపాల్ ఖేమ్కా, భాజపా నేత సురేంద్ర కేవాట్‌లు హత్యకు గురయ్యారు. వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు ప్రముఖ వ్యక్తులు హత్యకు గురవ్వడం రాష్ట్రంలోని శాంతిభద్రతలపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. సరిగ్గా ఎన్నికలకు ముందు ఇలాంటి వరుస ఘటనలు చోటు చేసుకోవడం చర్చనీయాంశమవుతోంది. మరోవైపు ఎలాగైనా అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తుండగా.. అధికారాన్ని నిలబెట్టుకోవాలని ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా రానున్న ఐదేళ్లలో కోటి మందికి ఉద్యోగాలు కల్పిస్తామని కీలక ప్రకటన చేశారు.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు



**న్యూఢిల్లీ:** మూడు రాష్ట్రాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గవర్నర్లను నియమించారు. హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ అషిమ్ కుమార్ ఘోష్, గోవా గవర్నర్‌గా పూసపాటి అశోక్ గజపతి రాజు, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవిందర్ గుప్తా నియమిస్తూ సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు

**అశోక్ గజపతి రాజు రాజకీయ నేపథ్యం**

పూసపాటి అశోక్ గజపతి రాజు టీడీపీ సీనియర్ నేతగా, కేంద్ర మాజీ మంత్రిగా రాజకీయాల్లో రాణించారు. తాజాగా ఆయన్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గోవా గవర్నర్‌గా నియమించారు. అశోక్ గజపతిరాజు ఏడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేశారు. 2014లో ఎంపీగా గెలిచి నరేంద్ర మోదీ ప్రభుత్వంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సైజ్, రెవెన్యూ, వాణిజ్య పన్నులు, ఫైనాన్స్ వంటి కీలక శాఖలను నిర్వహించారు.

**రాజవంశీయ నేపథ్యం**

అశోక్ గజపతి రాజు తండ్రి పూసపాటి విజయరామ గజపతి రాజు. విజయనగరం సంస్థానపు చివరి మహారాజు. అశోక్ గతపతి రాజు రాజకీయాలతో పాటు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్‌గా సేవలందించారు. ఇవాళ గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజును నియమిస్తున్నట్లు రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.

## ప్రభుత్వానికి వ్యతిరేకంగా పిటిషన్లు వేస్తేనే.. నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు



**నాగ్‌పూర్:** ప్రజా పరిపాలన క్రమశిక్షణగా సాగాలంటే ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టుల్లో కేసులు వేయడం అవసరమని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. అలా ప్రభుత్వాన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు వేసేవారే ఈ సమాజానికి కావాలని అభిప్రాయపడ్డారు. ఒక్కోసారి ప్రభుత్వం చేయలేని పనిని కూడా కోర్టు ఉత్తర్వులు చేయిస్తాయన్నారు. నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టులో పిటిషన్లు వేసే కొంతమంది వ్యక్తులు సమాజంలో ఉండాలి. అప్పుడే రాజకీయ నాయకులు క్రమశిక్షణగా వ్యవహరిస్తారు. న్యాయస్థానం ఇచ్చే ఉత్తర్వులు మంత్రుల నిర్ణయాల కంటే బలమైనవి. కొన్నిసార్లు రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ప్రజాప్రతినిధులు సరైన నిర్ణయాలు తీసుకోలేరు. అలాంటప్పుడు కోర్టులు ఆదేశాలిస్తే వాటిని ప్రభుత్వాలు తప్పనిసరిగా, తక్షణమే పాటించాల్సి వస్తుంది" అని గడ్కరీ అన్నారు. గతంలో కొందరు సమాజశ్రేయస్సు కోసం ప్రభుత్వాలతో న్యాయపోరాటం చేశారని కేంద్రమంత్రి ఈసందర్భంగా గుర్తుచేశారు. వారి పోరాటంతో ప్రభుత్వాలు కూడా తలొగ్గి నిర్ణయాలు మార్చుకున్న సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. "కోర్టుల్లో కేసులు వేయడం అనేది కేవలం హక్కు మాత్రమే కాదు.. ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా పనిచేసేందుకు సమాజానికి ఉన్న శక్తిమంతమైన సాధనం. బాధ్యాతయుత పాలన, ప్రజాప్రయోజనాలను పరిరక్షించడం కోసం న్యాయవ్యవస్థను సమర్థంగా ఉపయోగించుకోవాలి" అని గడ్కరీ సూచించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.జ

## రష్యాలో 10 లక్షలమంది భారత కార్మికులకు ఉపాధి!



ఇంటర్నెట్‌డెస్క్: దేశంలోని పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికశక్తి కొరతను అధిగమించేందుకు భారత్‌వైపు రష్యా దృష్టి సారించింది. దాంతో ఈ ఏడాది చివరి నాటికి 10 లక్షల మంది నైపుణ్యం కలిగిన భారత కార్మికులకు రష్యా ఉపాధి కల్పించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఆ దేశంలో యాకటెరిన్‌బర్గ్‌లో ఒక కొత్త కాన్సులేట్ జనరల్ ప్రారంభం కానుంది. ఇది వలస కార్మికుల అంశాలను పరిశీలించనుంది. ఈ విషయాన్ని ఉరల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చీఫ్ అంద్రీ బెసెడిన్ ఓ మీడియా సంస్థకు వెల్లడించారు. రష్యాలోని ఉరల్ పర్వతాలకు సమీపంలోని యాకటెరిన్ బర్గ్ ప్రాంతం భారీ పరిశ్రమలకు నిలయంగా ఉంది. అక్కడ మిలిటరీ ఇండస్ట్రియల్ కాంప్లెక్స్ కూడా ఉంది. ఈ పారిశ్రామిక సంస్థలు ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని బెసెడిన్ అన్నారు. మన దేశంతో పాటు శ్రీలంక, ఉత్తరకొరియా నుంచి కార్మికులను రప్పించేందుకు రష్యా ప్రయత్నిస్తోంది. అయితే ఆ ప్రక్రియలో కొన్ని సమస్యలు ఉన్నాయని భావిస్తోంది. 2024 నుంచి రష్యా సంస్థల్లో పనిచేసేందుకు భారత్ నుంచి వలస కార్మికులు రావడం ప్రారంభమైంది. రష్యా కార్మికశాఖ అంచనా ప్రకారం.. 2030 నాటికి ఆ దేశంలో కార్మిక శక్తి కొరత 3.1 మిలియన్లుగా ఉండనుంది. ఈ క్రమంలోనే విదేశీ కార్మికులను ఆహ్వానిస్తోంది.

# రేషన్ కార్డు అంటే పేదవారి ఆత్మగౌరవం.. గుర్తింపు

-మొదటిపేజీ తరువాయి


కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3.58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




# కలగా మారుతున్న గిరిజన వర్శిటీ...

**అదిలాబాద్ :** అడవుల జిల్లా ఆదిలాబాద్ అంటేనే... ఆదివాసీలు. అలాంటి ఆదిలాబాద్‌కు గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తూ గతంలో పాలకులు ప్రకటన సైతం చేశారు. కానీ యూనివర్సిటీ ఏర్పాటు కల నేటికి నెరవేరకపోవడంతో, జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు కల కలగానే మిగిలిపోనుందా అని జిల్లా ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఉన్నత విద్యా సంస్థల స్థాపనకు అనువైన ప్రాంతాల అధ్యయనానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నియమించిన ప్రొఫెసర్ల కమిటీ ఆదిలాబాద్ ప్రాంతంలో ఉన్నత విద్య సంస్థల ఏర్పాటుకు అనువైన అవకాశాలు పూర్తి స్థాయిలో ఉన్నాయని దింతో జిల్లాకు గిరిజన యూనివర్సిటీని ప్రకటించిన సంగతి తెలిసిందే. దశాబ్దాలుగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు కాకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని పాత 10 జిల్లాల్లో యూని వర్సిటీ లేని ఏకైక జిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిలిచింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహజసిద్ధ ప్రకృతి వనరులకు, అడవులకు, భిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రసిద్ధి. సింగరేణి బొగ్గు గనులు, సున్నపురాయి, కాగితపు పరిశ్రమ, మాంగనీస్ గను లు విస్తరించాయి. పెన్ గంగా, గోదావరి, ప్రాణహిత, పెద్దవాగు నదులున్నాయి. మూడు కాలాల్లో నమోదయ్యే భిన్నమైన వాతావరణ స్థితిగతులు పరిశోధనలకు నెలవు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కల్గిన చదువుల తల్లి సరస్వతి దేవి కొలువైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం లేకపోవడంతో ఈ ప్రాంత వాసులు ఉన్నత చదువుల కోసం అష్టకష్టాల నడుమ ఉమ్మడి జిల్లాను దాటి వేరే జిల్లాలకు వెళు న్నారు. మరికొంత మంది ఆర్థికభారం, దూరభారం వల్ల మధ్యలోనే చదువులకు స్వస్తి పలుకుతున్నారు. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాలలో అంబేద్కర్ విశ్వవిద్యాల యం అధ్యయన కేంద్రాలు, దూర విద్యాకేంద్రాల ద్వారా పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయే తప్పితే పూర్తి స్థాయి పీజీ కోర్సుల కళాశాలలు లేకపోవడం ఉన్నత చదువుకు ప్రతికూలంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత వాసులకు ఉన్నత చదువులకే కాకుండా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరున్న ఉమ్మడి జిల్లాల్లో అటవీ విస్తీర్ణం ఎక్కువగా ఉండడం, సుమారు మూడు లక్షల యాభై వేలకు పైగా గిరిజనులు ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భౌగోళికంగా మహారాష్ట్ర, ఛత్తీషగఢ్‌లతో సరిహద్దును పంచుకోవడం, జిల్లా గుండా జాతీయ రహదారి 44 తో పాటు ఇతర రహదారులు వెళ్లడం, దక్షిణ మధ్య రైల్వే లైన్ జిల్లా నుండి వెళ్లడం, యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూములు ఉన్నప్పటికీ గిరిజన విశ్వవిద్యాలయం జిల్లాలో ఏర్పాటు చేయించడంలో ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు వైఫల్యం చెందారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2008 లో కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. అదే సంవత్సరం నవంబర్ 17న జీవో 797 ను విడుదల చేసింది. అప్పట్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు 2011 ఆగస్టు 27న జీవో 783 ని జారీ చేసింది. దీంతో జిల్లా, ఐటీడీఏ అధికార యంత్రాంగం ఉట్నూర్ లో యూనివర్సిటీ ఏర్పాటుకు కావాల్సిన భూమిని గుర్తించింది. ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు కావాల్సిన యూనివర్సిటీ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి ములుగు జిల్లాకు తరలించుకుపోయారు. ఉట్నూర్ లో ఏర్పాటు కావా ల్సిన గిరిజన విశ్వవిద్యాలయం ను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధుల, రాజకీయ నాయకుల నిర్లక్ష్యం కారణంగానే ములుగు జిల్లాకు తరలిపోయిందని జిల్లా ప్రజలు పేర్కొంటున్నారు. జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటుకై పాలకులపై స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు ఒత్తిడి చేయలేకపోవడంతోనే జిల్లా నుండి గిరిజన యూ నివర్సిటీ తరలిపోయిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గిరిజన యూనివర్సిటీ ఏర్పా టు కోసం ఉద్యమాలు చేసామని ఈ ప్రాంత ఆదివాసీ, గిరిజన సంఘాల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్యామ్ పిట్రోడా నేతృత్వంలోని నాలెడ్జ్ కమిషన్ సిపార్సుల మేరకు ప్రతి జిల్లాలో విశ్వవిద్యాలయలు ఏర్పాటు చేయాలని గతంలో కేంద్రం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ పట్టణాన్ని ఎంపిక చేశారు. దీనికి కారణం అప్పటికే కాకతీయ యూనివర్సిటీ కి అనుబంధంగా పీజీ కళాశాల భవనం ఉండటం, సుమారు 25 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న ఈ భవనంలో వసతులు, సౌకర్యాలకు కొదవలేకపోవడం సమీపంలో మరింత ప్రభుత్వ స్థలం ఉండటం వలన యూనివర్సిటీ ని ఏర్పాటు చేయవచ్చని భావించి మొదటి విడతగా 55 కోట్లు నిధులను కేటాయించారు. అప్పటి ప్రభుత్వ సిఫార్సుతో శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి పేరుతో సరస్వతి విశ్వవిద్యాలయం అని పేరును సైతం ప్రకటించా రు. కానీ ఆ సమయంలో రాష్ట్ర విభజన జరగడంతో యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదన అర్ధాంతరంగా నిలిచిపోయింది. సుమారు రెండు దశాబ్దాల పాటు నిర్మల్ కేంద్రంగా నడిచిన కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ప్రభుత్వ పీజీ కాలేజీ సైతం ప్రస్తుతం మూతపడింది. దీంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న ఒకే ఒక పీజీ సెంటర్ కూడా మూతపడింది. హైదరాబాద్ జే.ఎన్.టీ.యూకు అనుబంధంగా ఆదిలాబాద్ జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం జీవో నంబర్ 67 ను విడుదల చేసింది. కళాశాల ఏర్పాటు అవుతుందన్న తరుణంలో స్థల సేకరణ జరగక అది మరుగున పడింది. అ తర్వాత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కళాశాల ఏర్పాటు ప్రతిపాదన మరుగునపడి పోయింది. నిర్మల్‌కు చెందిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త నంగే శ్రీనివాస్ శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితిని ఏర్పాటు చేసి గత కొన్నేళ్లుగా సరస్వతీ విశ్వవిద్యాలయం పేరుతో యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఇప్పటికే పలుమార్లు ఉన్నత అధికారులను, కేంద్ర, రాష్ట్ర ప్రజా ప్రతినిధులను కలిసి యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఇటీవలే ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ ప్రముఖ పత్రిక ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఏర్పాటు ఆవశ్యకత పై విద్యార్థులు, విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాల నేతలు, రాజకీయ పార్టీల నేతలతో చర్చా వేదిక ను నిర్వహించింది. ఈ చర్చా వేదికలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో యూనివర్సిటీ ఏర్పాటు కావాల్సిందే అని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు గతంలో కేటాయించిన గిరిజన యూనివర్సిటీని ఎట్టి పరిస్థితిలో ఏర్పాటు చేయాలి, దీనికోసం గతంలో ఎన్నో ఉద్యమాలు చేపట్టాం. రానున్న రోజుల్లో సైతం ఉద్యమాలు చేపడతాం. ఇటీవల జరిగిన చర్చా వేదిక అనంతరం విద్యావేత్త, సామాజిక కార్యకర్త బద్దం పురుషోత్తం రెడ్డి సారథ్యంలో యూనివర్సిటీ సాధన జేఏసీ ని ఏర్పాటు చేసింది. వీరు త్వరలోనే తమ భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని పేర్కొన్నారు.




# మళ్లీ తెరపైకి కేబినెట్ విస్తరణ

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ లో రాజకీయాలు నిరంతరం వేడిపుట్టిస్తూనే ఉంటాయి. మంత్రి వర్గ విస్తరణ అధినాయకత్వం ఎలాగోలా పూర్తి చేసింది. రేవంత్ రెడ్డి కేబినెట్ లో మొన్నటి వరకూ మొత్తం ఆరు పోస్టులు ఖాళీగా ఉండగా అందులో మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ఎస్సీలో మాల, మాదిగ సామాజికవర్గానికి చెందిన నేతలతో పాటు బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు ఇచ్చారు. మంత్రివర్గం విస్తరణ జరిగిన వెంటనే కొంత అసంతృప్తులు బయటకు వచ్చినప్పటికీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షినటరాజన్ లు అసంతృప్త నేతలను బుజ్జగించారు. స్థానికసంస్థల ఎన్నికల తర్వాత మిగిలిన మూడు పోస్టులను భర్తీ చేస్తామని పార్టీ హైకమాండ్ చెబుతుంది. అయితే తనకు మంత్రి పదవి దక్కని నేతలు మాత్రం పార్టీ కార్యక్రమాలకు దూరంగానే ఉంటున్నారు. తమ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమవుతున్నారు. అంతే తప్ప తాము రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై వారు స్పందించడం లేదు. భవిష్యత్ లోనూ మంత్రి పదవి దక్కుతుందన్న గ్యారంటీ మాత్రం లేదని తెలిసిన తర్వాత పూర్తిగా నిరుత్సాహంలో పడిపోయారు. అందులో ప్రధానంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒకరు. ఆయన తనకు మంత్రి పదవి తప్పకుండా వస్తుందని భావించారు. ఎన్నికలకు ముందు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అయితే అనేక కారణాల వల్ల ఆయనకు మంత్రి పదవి దక్కలేదు.. తనకు మంత్రి పదవి వస్తుందని, హోంమంత్రి పదవి ఆశిస్తున్నట్లు కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో అన్నారంటే ఆయన ఎంత కాన్ఫిడెన్స్ గా ఉన్నారో అర్థమవుతుంది. తనతో పాటు బీజేపీ నుంచి కాంగ్రెస్ లో చేరిన గడ్డం వివేక్ కు మంత్రి పదవి దక్కినా తనకు దక్కకపోవడానికి ప్రధాన కారణం రెడ్డి సామాజికవర్గమేనని అందరికీ తెలుసు. దీంతో పాటు జిల్లా కూడా ఒక కారణం. ఇప్పటికే నల్లగొండ జిల్లా నుంచి తన సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ఉన్నారు. మరో పదవి ఇవ్వాలంటే ఒక కుటుంబంలో ఇద్దరికి అనేది పార్టీ హైకమాండ్ కు కూడా ఇబ్బందికరంగా మారింది. అందువల్లనే మొన్న మంత్రి వర్గ విస్తరణలో రెడ్డి సామాజికవర్గాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారు.. ఇక ఇప్పుడు త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. మంత్రివర్గంలో ముస్లిం సామాజికవర్గానికి చెందిన వారు లేరు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత రానున్న మూడు పోస్టులు కూడా ప్రాంతాల పరంగా, సామాజికపరంగా ఇతరులకు కేటాయించే అవకాశముందన్న సమాచారం అందడంతోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైలెంట్ గా ఉన్నారని తెలిసింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల వరకూ కొంత సంయమనాన్ని పాటించి తర్వాత రాజగోపాల్ రెడ్డి తన అసంతృప్తిని బహిరంగంగా వెళ్ల గక్కే అవకాశముంది. చూస్తుంటే ఆ మూడు పోస్టులను కూడా ఇతర సామాజికవర్గాలకు, బలహీనవర్గాలకు కేటాయించి రెడ్ల వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టేయాలన్న యోచనలో హైకమాండ్ ఉన్నట్లు తెలిసింది. మొత్తం మీద మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్న రెడ్డి సామాజికవర్గం నేతలకు మాత్రం ఈసారి కూడా ఆశాభంగమే ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ బీసీల చాంపియన్




**హైదరాబాద్:** తెలంగాణ బీజేపీ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలకు పొన్నం కౌంటరిచ్చారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి వచ్చే నిధులను ఆయనే ఆపుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్ పార్టీ బీసీల చాంపియన్. గుడ్డుకు వెంట్రుక కట్టే పని పెట్టుకోవద్దని బీజేపీ నేతలకు విజ్ఞప్తి చేస్తున్నాం. బీజేపీ నేతలు అరవింద్, బండి సంజయ్, ఈటల రాజేందర్, లక్ష్మణ్, కృష్ణయ్య గారు బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపాలని కోరుతున్నాం. తెలంగాణ కుల గణన విప్లవాత్మక నిర్ణయమని స్వయానా వారణాసి ప్రజా ప్రతినిధి (ఆర్ఎస్ఎస్)నేత నాతో అన్నారు. బీజేపీ నేతలు దుర్బుద్ధిని వీడండి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. అంతకంటే ముందు ఇచ్చిన హామీ మేరకు స్పష్టమైన విధానంతో కుల సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం తీసుకొచ్చాం. చట్టం 3, 4 ప్రకారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. బీజేపీ లక్ష్మణ్ అసహనంతో మాట్లాడున్నారు. రాష్ట్రానికి కేంద్రం నిధులు మీరే ఆపారు. చట్టపరమైన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని బీసీ రిజర్వేషన్ల బిల్లును ముందుకు తీసుకెళ్తున్నాం. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడకండి. బీసీ రిజర్వేషన్ల పట్ల మాకు చిత్త శుద్ధి ఉంది. రాష్ట్రపతి ఆమోదం పొందించి తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రాన్ని ఒప్పించండి. ఫ్యూడల్ సిద్ధాంతాలతో అడ్డుపడకండి. బిల్లు చట్టబద్ధత కోసం సీఎం రేవంత్, మంత్రులందరం సిద్ధంగా ఉన్నాం.. మీ నాయకులను తీసుకుని రండి ఢిల్లీకి వెళ్దాం. బీఆర్ఎస్ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక పదవి బీసీలకు ఇవ్వలేరా?. ఆర్డినెన్సు తీసుకొచ్చే అవకాశం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటే.. దొంగ దొంగ అంటూ డ్రామాలు చేస్తున్నారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం 50 శాతం ఎత్తేసినపుడు.. బీసీ రిజర్వేషన్లు ఎందుకు సాకారం కాదు అని ప్రశ్నిస్తున్నా. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ అయినా సరే గెలిచేది బీసీ అభ్యర్థి అనే విషయం మరిచిపోకూడదు. బీసీ రిజర్వేషన్లుకు మద్దతు ఇవ్వాల్సిందిగా అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

తీయాలన్న ఆలోచన వచ్చినందుకు మూవీ టీమ్‌ను అభినందిస్తున్నా. నలభయేళ్ల క్రితం రామాయణం సీరియల్ అందరికీ చేరువైంది. కొవిడ్ సమయంలో మళ్లీ ఆ సీరియన్‌ను టెలికాస్ట్ చేస్తే ప్రపంచ రికార్డు సృష్టించింది. 2035లోపు తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దాలని మేం సంకల్పించాం. 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. దీనికోసం 2047 విజన్ డాక్యుమెంట్ సిద్ధం చేసుకుంటున్నాం. ఇందులో సినీ రంగానికి ప్రత్యేక చాప్టర్ ఉంటుంది. నాడు రామానంద్ సాగర్ తీసిన రామాయణం సీరియల్ ఎంత పాపులర్ అయిందో.. 'శ్రీమద్భాగవతం పార్ట్-1' కూడా అంత హిట్ అవ్వాలని కోరుకుంటున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి..

-మొదటిపేజీ తరువాయి

వదిలేస్తున్నారని, కానీ నేను కడుపులో పెట్టుకుని కాచుకుంటున్నాని చెప్పారు. కాలం తీరితే ఎవరు ఏది అనుభవించాలో అది అనుభవిస్తారని, తాను అడ్డురానని పేర్కొన్నారు. 'బోనాల జాతరకు సంతోషంగా సాకలు పోసి బాగా చేశారు. ప్రతీసారి చేసినట్టే ఈ సారి కూడా పొరపాటు చేశారు. ప్రతి సంవత్సరం చెబుతునా.. నా బిడ్డలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాను. నా పూజలు అన్ని సక్రమంగా జరిపించాలి. వేల రాసులు నేను రప్పించుకుంటున్న. నాకు రక్తం బలి ఇవ్వడం లేదు. మీరు మాత్రం ఆరగిస్తారు. నాకు మాత్రం ఇవ్వడం లేదు.. నాకు సరిగ్గా పూజలు చెయ్యకపోతే రక్తం కక్కుకొని చస్తారు. నాకు పూజలు సరిగ్గా జరిపించడం లేదు.. అందుకే మరణాలు పెరుగుతున్నాయి. నేను అస్సలు ఆ విషయంలో అడ్డుపడను. నాకు రక్తం బలి కావాలి. నన్ను కొలిచే వారికి నేను ఎప్పుడు తోడుగా నిలబడుతాను. రాబోయే రోజుల్లో మహమ్మారి వస్తుంది. ప్రజలు జాగ్రత్త ఉండాలి. అగ్ని ప్రమాదాలు బాగా జరుగుతాయి. ఈ సంవత్సరం కూడా వర్షాలు బాగా కురుస్తాయి. ఐదు వారాలు పాటు నాకు పూజలు, సాక పోసి ఆనంద పరచాలి. నాకు రక్తం చూపించండి లేకపోతే అల్లకల్లోలం జరుగుతుంది. నా రూపాన్ని పెట్టడానికి కూడా అడ్డుపడుతున్నారు.' అని మాతంగి స్వర్ణలత భవిష్యవాణి వినిపించారు.

## బీసీలకు కాంగ్రెస్ అన్యాయం..

-మొదటిపేజీ తరువాయి

ఇవాళ(సోమవారం) నల్గొండ జిల్లాలో రామచందర్‌రావు పర్యటించారు. ఆయనకు బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ నేతలకు రాబోయే ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీనేనని నొక్కిచెప్పారు. తమ కార్యకర్తల కళ త్వరలో నెరవేరబోతుందని ఉద్ఘాటించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గ్రామగ్రామాన కాషాయం జెండా ఎగరవేయాలని బీజేపీ శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. కాంగ్రెస్‌కి ఓట్లు వేసి ప్రజలు బాధపడుతున్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కుటుంబ పార్టీలని.. నల్లగొండలో ఆ రెండు పార్టీల్లోని కుటుంబాలే పరిపాలిస్తున్నాయని విమర్శించారు. మతపరమైన రిజర్వేషన్లను తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక విధానాలపై బీజేపీ పోరాడుతోందని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనను చూశారని.. బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని రామచందర్‌రావు కోరారు.

## ఆరాంఘర్ లో ఆర్టీసీ బస్ స్టేషన్...

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో రాష్ట్ర, అంతర్రాష్ట్ర బస్సుల కోసం మరో భారీ బస్ టెర్మినల్ అందుబాటులోకి రానుంది. మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే అంతర్రాష్ట్ర బస్సుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ప్రస్తుతం పొరుగు రాష్ట్రాలు, జిల్లాల నుంచి వచ్చే బస్సులు నగరంలో ట్రాఫిక్‌జామ్ సమస్యల కారణంగా ఎంజీబీఎస్‌కు (మహాత్మా గాంధీ బస్ స్టేషన్) ఆలస్యంగా చేరుకుంటున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా ఆధునిక బస్ టెర్మినల్ ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులు ప్రణాళిక రూపొందించారు. జాతీయ రహదారి 44కు పక్కనే ఆరాంఘర్‌లో 7.22 ఎకరాల స్థలాన్ని ఆర్టీసీ గుర్తించింది. ఈ స్థలంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్ (ఐసీఎస్‌డబ్ల్యూ) భవనాలున్నాయి. వాటికి పరిహారంగా రూ. 6 కోట్లు చెల్లించేందుకు ఆర్టీసీ ముందుకు వచ్చింది. ఈ భూమిని ఆర్టీసీ బస్ టెర్మినల్‌కు కేటాయించాలని కోరుతూ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 2025 జనవరి 25న రెవెన్యూశాఖకు లేఖ రాశారు. అయితే ఆరు నెలలు దాటినా ఈ అంశం ఇంకా కొలిక్కిరాలేదు. ఈ భూకేటాయింపు ప్రతిపాదన రంగారెడ్డి కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే నగరంలో ఇంటర్‌స్టేట్ బస్ టెర్మినల్ ఏర్పాటుకు అడుగు పడుతుంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో రెండు ప్రధాన భారీ బస్ టెర్మినల్స్ ఉన్నాయి మహాత్మా గాంధీ బస్ స్టేషన్ హైదరాబాద్‌లోని అతిపెద్ద, ముఖ్యమైన బస్ స్టేషన్లలో ఒకటి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, అలాగే పొరుగు రాష్ట్రాలకు వెళ్లే బస్సులకు ఇది ప్రధాన కేంద్రం. ప్రతిరోజు లక్షలాది మంది ప్రయాణికులు దీని ద్వారా రాకపోకలు సాగిస్తారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ సమీపంలోని జుబ్లీ బస్ స్టేషన్ ప్రధానంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్సులకు సేవలందిస్తుంది. కొత్త బస్ టెర్మినల్ అందుబాటులోకి వస్తే దక్షిణ తెలంగాణ జిల్లాల నుండి వచ్చే బస్సులకు, అలాగే

## సంపాదకీయం

# కృత్రిమ మేధతో భవితకు ధీమా

కృత్రిమ మేధ (ఎఐ) అనేది యంత్రాలు మానవులవలే ఆలోచించి, మానవ సామర్థ్యాలను అనుకరించే పనులను చేయగల సాంకేతికత. ఈ సాంకేతికత భారీ డేటాను సేకరించి, గణిత నమూనాలు లేదా అల్గారిథమ్‌ల ద్వారా నమూనాలను గుర్తించి, ఊహలు చేసేందుకు శిక్షణ పొందుతుంది. శిక్షణ తర్వాత, ఈ అల్గారిథమ్‌లు వివిధ అనువర్తనాల్లో ఉపయోగించబడతాయి. కొత్త డేటా నుండి నేర్చుకుంటూ, చిత్రాన్ని గుర్తించటం, భాషా ప్రాసెసింగ్, డేటా విశ్లేషణ వంటి సంక్లిష్ట పనులను మరింత ఖచ్చితత్వంతో నిర్వహిస్తాయి. ఎఐలో ప్రధాన రకాలు ఉన్నాయి. మెషిన్ లెర్నింగ్ డేటా నుండి నేర్చుకుని నిర్దిష్ట పనులను చేస్తుంది. దాని ఖచ్చితత్వం అనుభవంతోపాటు పెరుగుతుంది. డీప్‌లెర్నింగ్ మానవ మెదడును పోలి ఉంటుంది. అది న్యూరల్ నెట్‌వర్క్‌ల ద్వారా సంక్లిష్ట నమూనాలను గుర్తిస్తుంది. వైద్య చిత్రాల విశ్లేషణ, ఉపగ్రహ చిత్రాల్లో కదలికలు, ప్రకంపనలను గుర్తించడం వంటి పనులకు ఉపయోగపడుతుంది. న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్‌ఎల్‌పి) మానవ భాషను అర్థం చేసుకుని, సంభాషించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జనరేటివ్ ఎఐ టెక్ట్స్, చిత్రాలు, వీడియోల వంటి కొత్త కంటెంట్‌ను సృష్టిస్తుంది. (%జతీమ్ఫ్‌వం ఎశీత్‌వత్%) కళ, వినోదం, మార్కెటింగ్, సాఫ్ట్‌వేర్ మొదలైన అనేక రంగాల్లో, వాటి అభివృద్ధిలో అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ఎఐ ఏజెంట్లు స్వయంచాలకంగా (తమకు తామే స్వయంగా) నిర్ణయాలు తీసుకుంటాయి. ఏజెంటిక్ ఎఐ బహుళ ఏజెంట్ల సమన్వయంతో సంక్లిష్ట పనులను నిర్వహిస్తుంది. ఉదాహరణకు, పరిశోధన లేదా సాఫ్ట్‌వేర్ సమస్యల వంటివి పరిష్కరిస్తుంది. ఎఐ నాలుగు వర్గాలుగా విభజించబడింది: రియాక్టివ్ ఎఐ సమాచారం ఆధారంగా ఫలితాలను ఉత్పత్తి చేస్తుంది. లిమిటెడ్ మెమరీ ఎఐ గత డేటాను ఉపయోగించి ఊహలు చేస్తుంది. థియరీ ఆఫ్ మైండ్ ఎఐ మానవ భావోద్వేగాలను అర్థం చేసుకునే సైద్ధాంతిక సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. సెల్ఫ్– అవేర్ ఎఐ యంత్రాలకు మానవ స్థాయి స్పృహను ఇవ్వగల సైద్ధాంతిక దశను కలిగి ఉంటుంది. ప్రస్తుతం, ఎఐ సమస్యలను పరిష్కరించడం, పరిష్కారాలను అభివృద్ధి చేయడం, ప్రశ్నలకు సమాధానమివ్వడం, సూచనలను అందించడం వంటివి చేస్తోంది. 'డ్రాప్‌బాక్స్', 'చాట్‌జిపిటి', 'సౌండ్‌రా' వంటి సాధనాలు మన సమయాన్ని ఎంతగానో ఆదా చేస్తాయి. ఉత్పాదకతను పెంచుతాయి. స్మార్ట్ ఫోన్ అసిస్టెంట్లు, ఇ–కామర్స్ సిఫారసు వ్యవస్థలు, స్వయంచాలక వాహనాలు, మోసం గుర్తింపు, ఆరోగ్య సంరక్షణ, వాతావరణ పరిశోధనలో ఎఐ ఉపయోగించబడుతోంది. ఎఐ కొత్త విద్యుత్ అని ఆండ్రూ ఎన్జీ పేర్కొన్నారు. గూగుల్ మ్యాప్స్, టెక్ట్స్ ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్ వంటి రోజువారీ సాధనాల్లో ఎఐ ఇప్పటికే ఉంది. ఎఐ నైపుణ్యాల డిమాండ్ గత దశాబ్దంలో నాలుగు రెట్లు పెరిగింది. ప్రస్తుతం ఎఐ సంబంధిత ఉద్యోగులకు 11 శాతం ఎక్కువ వేతనం లభిస్తున్నాయి. సమాచారం, ఆర్థిక శాఖ, పరిపాలన రంగాలలో ప్రత్యేకంగా ఎఐని ఉపయోగిస్తున్నారు. అనేక ఇతర రంగాలలో ఎఐ వాడకం నానాటికీ అనూహ్యంగా పెరుగుతోంది. ఎఐ డేటా ఎంట్రీ వంటి పునరావృత (రొటీన్) పనులను ఆటోమేట్‌గా వేగంగా పని చేస్తుంది. భారీ డేటాను సైతం విశ్లేషించి, తార్కిక నిర్ణయాలకు సహాయపడుతుంది. చాట్ బాట్‌లు కస్టమర్ డిమాండ్ మేరకు స్ట్రీమ్‌లైన్ చేస్తాయి. జెపి మోర్గాన్ ఒమ్ని ఎఐ ప్లాట్‌ఫారమ్ ఆర్థిక అంతర్ దృష్టులను అందించి, ఖర్చులను తగ్గిస్తుంది. 2028 నాటికి 90 శాతం యజమానులు ఎఐని అమలు చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఎఐ ఆటోమేషన్ 25 శాతం ఉద్యోగాలను భర్తీ చేయవచ్చు. కానీ సైబర్ సెక్యూరిటీ, డేటా విశ్లేషణ వంటి కొత్త రంగాల్లో అవకాశాలను మరింత ఎక్కువగా సృష్టించే అవకాశం ఉంది. ఆర్థికం, ఇ– కామర్స్, ఆరోగ్య సంరక్షణ, విద్య, బీమా, న్యాయ సేవలు ఇలా అనేక రంగాల్లో ఎఐ వాడకం విస్తరించుకుంటూ పోతుంది. గ్రంథాలయలలో ఎఐ వాడకం ఇంకా ప్రారంభ దశలో ఉన్నప్పటికీ, జ్ఞాన ప్రాప్యతను విస్తరిస్తుంది. చాట్‌బాట్‌లు కస్టమర్‌ను గుర్తించటం, నిర్ధారణ చేసుకోవటం, డేటా పర్యవేక్షణ, ఖర్చు ఆదాలో సహాయపడుతునతున్నాయి. కానీ ప్రస్తుతం అసమర్థమైన స్పందనల కారణంగా మానవ లైబ్రరీయన్‌లను పూర్తిగా రీప్లేస్ చేయలేవు. మనిషికి బహు విధాలుగా ఉపయోగపడే సాధనంగా చెప్పచ్చు. ఎఐ సర్క్యులేషన్, కాటలాగింగ్ వంటి పనులను ఆటోమేట్‌గా చేస్తుంది, 'టెక్ట్ టు –స్పీచ్' ద్వారా సౌలభ్యతను మెరుగుపరుస్తుంది, డేటా విశ్లేషణ, విషయ సేకరణ, విషయ నిర్వహణ, మెటా డేటా ఖచ్చితత్వాన్ని పెంచుతుంది. లైబ్రరీయన్‌లు ఎఐని గురించిన అవగాహను పెంచుకోవాలి. దానికి సంబంధించిన జ్ఞానాన్ని లోతుగా పొందాలి. అందుకు వర్క్‌షాప్‌లు, శిక్షణా తరగతులు ఎక్కువగా నిర్వహించాలి. ఎఐ పై ప్రపంచ వ్యాప్తంగా అనేక విధాలుగా పరిశోధనలు జరుగుతున్నాయి. వాటిలో అప్ డేట్ వర్షన్లు గురించి లైబ్రేరియన్స్ ఎప్పటికపుడు తెలుసుకుంటూ ఉండాలి. ఎఐని బాధ్యతాయుతగా ఉపయోగించాలి. గమనించాల్సిన విషయాలు: ఎఐ ఎల్లప్పుడూ ఖచ్చితమైనది కాదు. ఎఐ పై మానవ తనిఖీ, పర్యవేక్షణ అవసరం. న్యాయ శాస్త్రంలో, పరిశోధనా రంగాలలో దీనిని జాగ్రత్తగా ఉపయోగించాలి. ఎందుకంటే ఇది కొన్ని తప్పుడు సమాచారాన్ని ఉత్పత్తి చేయవచ్చు. దీనికి వేగంగా సమాచారాన్ని తీసుకుని విశేషణ చేస్తుంది. అయితే అది విషయాన్ని నేర్చుకునే సమయంలో తప్పు సమాచారం ఇస్తే దానినే యథాతథంగా నేర్చుకొని తప్పు సమాధానమే మనకు ఇస్తుంది. రఫ్ డ్రాఫ్ట్‌లు, రాయడంలో లోపాల తగ్గిస్తుంది. పదేపదే చేయవలసిన రొటీన్ పునరావృత పనులకు ఎఐ ఉపయోగపడుతుంది. కానీ, అది ప్రస్తుత పరిస్థితుల్లో భావోద్వేగాలను వ్యక్తీకరించలేదు. భవిష్యత్తులో చెప్పలేం. అందుకే దీనికి మానవ స్పర్శ అవసరం. ఎఐ సాక్షరత పాఠశాల పాఠ్యాంశాల్లో భాగం కావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇది భవిష్యత్తు కెరీర్‌లకు ఉపయోగపడుతుంది. సామాజిక అభివృద్ధికి అది కీలకం కానుంది. ఎఐని గురించి ప్రతి ఒక్కరూ క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. దీనిని సమర్థవంతంగా ఉపయోగించడానికి నిరంతర శిక్షణ, వృత్తిపరమైన అభివృద్ధి అవసరం ఉంటుంది. లైబ్రరీలు, విద్యా సంస్థలు ఎఐని సమీకరించడం ద్వారా డిజిటల్ సామర్థ్యాన్ని,ఆవిష్కరణలను పెంపొందించగలవు. ఎఐ మన జీవితాలను, పని వాతావరణాన్ని, విద్యను వేగంగా మార్చివేస్తోంది. అలాగే దీనిని బాధ్యతాయుతంగా ఉపయోగించడం ద్వారా మనం భవిష్యత్తును మరింత సమర్థవంతంగా, సమగ్రంగా రూపొందించగలం.


## సామాజిక సేవలకు ప్రతిరూపం

# దుర్గాబాయ్ దేశ్‌ముఖ్



ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరుగాంచారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు. భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి చైర్ పర్సన్ గా వ్యవహరించారు. 1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు. ఆమెను భారతదేశంలో సోషల్ సర్వీస్ మదర్ గా పిలిచేవారు. అనేక మహిళా సంస్థలు, సాంఘిక సంక్షేమ సంస్థలను ప్రారంభించి స్త్రీల అభ్యున్నతికి కృషిచేశారు. ఆమె ఆధ్వర్యంలో 1937లో చెన్నపట్నంలో (ప్రస్తుత చెన్నై లో) ఆంధ్ర మహిళా సభ స్థాపించ బడింది. హైదరాబాద్ లో ఆంధ్ర మహిళా సభను స్థాపించారు. ఇప్పటికీ పనిచేసే ఆసంస్థ పేరుతోనే ఆవీధిని పిలుస్తారు. అక్కడ వితంతువులకు,అనాధ స్త్రీలకు చదువు చెప్పించడం, రకరకాల పనులలో శిక్షణ ఇప్పించి వారి కాళ్ళమీద వారు నిలబడేటట్లుగా తయారు చేసేవారు. రాష్ట్ర మంతటా ఎన్నో కళాశాలలు, వసతిగృహాలు, నర్సింగ్ హోమ్‌లు, వృత్తి విద్యాకేంద్రాలు నెలకొల్పారు. లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే బాల సంఘాన్నికూడా స్థాపించారు. నర్సింగ్ కాలేజీ లను స్థాపించారు. ఆంధ్ర మహిళ పత్రికను స్థాపించి సంపాదకత్వం వహించారు. 1953 జనవరి 22న దేశ్‌ముఖ్ వివాహం దుర్గాబాయ్ తో జరిగింది. అది ద్వితీయ, అంతర్రాష్ట్ర, ఆదర్శ వివాహం అయినందున దేశంలో గొప్ప సంచలనం సృష్టించింది. వారి పెళ్లి పత్రంపై నెహ్రూ, ఆచార్య కృపలానీ దంపతులు సాక్షులుగా సంతకాలు చేశారు. దుర్గాబాయ్‌తో వివాహం జరిగిన తర్వాత మొదటి జన్మదినాన్ని ఆయన తన ఇంట్లో చాలా నిరాడంబరంగా జరుపు కున్నారు. ఈ సంగతి నెహ్రూకు తెలిసి, తీరిక చేసుకొని నెహ్రూ వాళ్ల ఇంటికి వెళ్లారట. 'ఏం దుర్గాబాయ్! దేశ్‌ముఖ్ నీ భర్తే కావచ్చు.. నా క్యాబినెట్ మంత్రి సుమా!' అని చమత్కరించారట. ఆ దంపతులు ఇచ్చిన టీ బిస్కెట్ తీసుకుని నెహ్రూ మందహాసంతో వెళ్లిపోయారట. ఇలాంటి ఆప్యాయత ఈ రోజుల్లో కనిపించడం బహు అరుదు. 1971లో సాక్షారతా భవన్ ని ప్రారంభించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం దుర్గాబాయికి 1971లో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. 1975లో భారత ప్రభుత్వం పద్మ విభూషణ పురస్కారంతో సత్కరించగా, అదే సంవత్సరం ఆయన సతీమణి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కూడా పద్మ విభూషణ్ పొందడం, భార్యా భర్తలు ఇద్దరూ ఒకే ఏడాది పురస్కార గ్రహీతలు కావడం విశేషం. ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్, 1971 – నెహ్రూ లిటరసీ అవార్డు (వయోజన విద్యాసేవలకు గుర్తింపుగా), యునెస్కో నుండి పాల్ జి. హాఫ్‌మన్ అవార్డు పొందారు. అసమాన ప్రజ్ఞా పాటవాతో చిర కాలం గుర్తుండే కార్యక్రమాలకు పురుడు పోసిన దుర్గాబాయ్ 1981 మే 9వ తేదీన హైదరాబాదులో మరణించారు.

# మాటల మాంత్రికుడు డి.వి.నరసరాజు



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో తన రచనతో ఎన్నో మరపురాని చిత్రాలను అందించిన ప్రసిద్ధ రచయిత డి.వి. నరసరాజు. సినీ కథ, సంభాషణల రచయితగా సుప్రసిద్ధులు. ఆయన రచించిన సినిమాలలో హాస్యరసం తొణికిస లాడుతూ ప్రేక్షకుల్ని నవ్వించింది. జన సామాన్య వాడుక లోని పదాలతోనే వాడి హాస్యం వ్యంగ్యం పండించిన కృషీవలుడు డి.వి.నరసరాజు. ఆయన మౌలికంగా నాటక రంగం తెలుగు పలుకు బడిని ఉపయోగించడంలో అందెవేసిన చేయి. డి.వి. నరసరాజుగా ప్రసిద్ధుడైన దాట్ల వెంకట నరసరాజు (జూలై 15, 1920 – ఆగష్టు 28, 2006) రంగస్థల, సినిమా నటుడు, రచయిత, దర్శకుడు. 1920 జూలై 15న గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మండలంలోని తాళ్లూరులో జన్మించాడు. ఆయన హేతువాది. నరసరాజు గుంటూరులోని హిందూ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకొని, హిందూ కళాశాలలో ఇంటర్ తర్వాత మద్రాసు లయోలా కళాశాల నుండి బి.ఏ పూర్తి చేశాడు. ఇప్పుడు విజయవాడలో కలసి పోయిన ముత్యాలంపాడు గ్రామంలో తొలి గ్రాడ్యుయేట్ దాట్ల వెంకట నరసరాజు. నాటక రచయితగా జీవితాన్ని ప్రారంభించాడు. సినిమాల లోకి రాకముందు నాటక రచయితగా పేరు తెచ్చు కున్నాడు. అంతర్వాణి, ఈ ఇల్లు అమ్మ బడును, వాపసు లాంటి సూపర్ హిట్ నాటకాలు రాశాడు. ఈనాడు పత్రికలో కొంతకాలం పనిచేశాడు. మొదటి నుంచి సృజనాత్మక కళల మీదే నరసరాజు దృష్టి. 1951లో పాతాళభైరవి సినిమా వందరోజుల ఉత్సవం సందర్భంగా ప్రదర్శించ బడిన నరసరాజు నాటకం "నాటకం" చూసాడు దర్శకుడు కె.వి.రెడ్డి. ఆయన ప్రతిభ చూసిన దిగ్దర్శకులు కేవీ రెడ్డి తన 'పెద్ద మనుషులు' చిత్రం ద్వారా నరసరాజును చిత్రసీమకు పరిచయం చేశారు. అలా నరసరాజు 1954లో పెద్ద మనుషులు సినిమాతో రచయితగా సినీరంగ ప్రవేశం చేశాడు. ఆ సినిమా విజయవంతం కావడంతో సినీ రచయితగా స్థిరపడ్డాడు. దొంగ రాముడు మూవీకి రచయితగా డి.వి.నరసరాజునే తీసుకున్నారు. గుండమ్మ కథకు మాటలు రాశాడు. రాముడు భీముడును సూపర్ డూపర్ హిట్ కొట్టించాడు. నరసరాజుతో ఎన్టీఆర్‌కు ఎక్కువ సాన్నిహిత్యం ఉండేది. తన స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన సాంఘిక చిత్రాలకు ఎక్కువగా నరసరాజుకే స్క్రిప్ట్ బాధ్యతలు అప్పగించేవారు ఎన్టీఆర్. అలా రూపుదిద్దుకున్న చిత్రాల్లో కోడలు దిద్దిన కాపురం ఒకటి. బడి పంతులు డైలాగ్స్ కోసం డబ్బులు తీసుకున్న ఆత్రేయ రాయని స్థితిలో చివరకు నరసరాజు పూర్తి చేయాల్సి వచ్చింది. యన్టీఆర్ హీరోగా రూపొందిన "నాదీ ఆడజన్మే, సి.ఐ.డి., తిక్క శంకరయ్య, బడి పంతులు, వాడే–వీడు, మగాడు, యమగోల, కేడీ నంబర్ వన్, యుగంధర్ లాంటి చిత్రాలలో ఆయన చిరకాలం గుర్తుండేలా రచనలు చేశారు. అక్కినేని హీరోగా రూపొందిన మూగనోము, గృహలక్ష్మి, జై జవాన్, ఇద్దరు అమ్మాయిలు, శ్రీరంగనీతులు, రావుగారిల్లు చిత్రాలకు నరసరాజు రచన చేశాడు. చిత్రపు నారాయణ మూర్తి తీవ్రమైన కష్టాల్లో ఉన్న పరిస్థితి చూసి సాధారణంగా పౌరాణికాలు పెద్దగా అంగీకరించని నరసరాజు భక్త ప్రహ్లాదకు పని చేశారు. రంగుల రాట్నం, రాజ మకుటం లాంటి సినిమాలు ఆయన ఖాతాలోకే వస్తాయి. యమగోల చిత్రంలో చాలా పొలిటికల్ డైలాగులు పేల్చి నరసరాజు జనంతో ఈలలు కొట్టించు కున్నారు. ఎమర్జన్సీ మీద కాంగ్రెస్ పార్టీ మీద చాలా సెటైర్లు రాయగా, తెర మీద చెప్పేది ఎన్టీఆర్ కావడంతో ఆ డైలాగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. నాటకం' అనే నాటకంతో రంగస్థలం మీద సంచలనం సృష్టించిన డి.వి.నరసరాజు తెర మీద కూడా రెండు సినిమాల్లో నటించారు. ఒక సినిమాకు దర్శకత్వం వహించాడు. అలా నరసరాజు 92కు పైగా సినిమాలకు కథను, మాటలను సమకూర్చాడు. ఆయన దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలలో కారు దిద్దిన కాపురం ఒకటి. వి.వి. సత్య నారాయణ తొలి చిత్రం చెవిలో పువ్వులో నరసరాజు హీరోయిన్ సీత తాతగా నటించారు. మనసు–మమత చిత్రంలోనూ ఓ కీలక పాత్ర పోషించారు నరసరాజు. ఈయన చివరి సినిమా 2006 లో విడుదలైన మాయా బజార్. ఆయన 2006 ఆగష్టు 28న హైదరాబాదులో మరణించాడు.

# నైపుణ్య యువతే ప్రపంచ భవిత

ప్రపంచంలోని 8.2 బిలియన్ల జనాభాలో 15 నుంచి 24 ఏండ్ల వయస్సు కలిగిన యువత జనాభా 1.22 బిలియన్లు (దాదాపు 15.4 శాతం) ఉన్నారు. అదే విధంగా ప్రపంచవ్యాప్తంగా 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 78 శాతం అనగా 6.4 బిలియన్లు ఉన్నారు. నేడు భారత జనాభా 1.46 బిలియన్లు ఉన్నది. ఇందులో 15 నుంచి 29 ఏండ్ల యువత జనాభా 40 శాతం వరకు ఉన్నది. మన దేశంలో 15 నుంచి 64 ఏండ్ల వయస్సు కలిగిన పని చేసే లేదా వర్కింగ్ క్లాస్ జనాభా 96.1 కోట్లు (లేదా 0.961 బిలియన్లు), అనగా 68 శాతం వరకు ఉన్నది. ఇండియాలో 15 ఏండ్ల లోపు జనాభా 24 శాతం, 64 ఏండ్లు దాటిన వారి జనాభా 7 శాతం వరకు ఉన్నది. ఇతర దేశాలతో పోల్చితే భారత జనాభా సగటు వయస్సు చాలా తక్కువగా 28.8 ఏండ్లు మాత్రమే ఉన్నది. జపాన్ ప్రజల సగటు వయస్సు 49.9 ఏండ్లు ఉన్నది. అందువల్లనే ఇండియాను "యువ భారత్" అని, జపాన్‌ను "ఓల్డ్ జపాన్" అని పిలుస్తున్నాం. యువత జనాభా అధికంగా ఉండడం వల్ల రాబోయే రోజుల్లో విశ్వ దేశాల్లో భారత్ ముందుండా తన సత్తాను గట్టిగా చాటుకోనున్నది. యువత అధికంగా ఉండడంతో పాటు ఆ యువత నైపుణ్య విద్యను పొందింతే భారత భవిత ఉజ్వలంగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అధిక యువ జనాభా కలిగిన యువ భారతాన్ని పలు సవాళ్లు కూడా వెంటాడుతున్నాయి. నేడు పరిశ్రమ ఆశిస్తున్న నైపుణ్యాలకు, నేటి మన యువత కలిగి ఉన్న నైపుణ్యాలకు మధ్య వ్యత్యాసం లేదా గ్యాప్ అధికంగా ఉండడంతో మన యువ శక్తి దేశాభివృద్ధికి అంతగా వినియోగపడడం లేదు. యువతలో అవసర నైపుణ్యాలు కొరవడితే నిరుద్యోగం పెరగడం, తక్కువ స్థాయి ఉద్యోగాలు చేయడం లాంటి ప్రతికూల ఫలితాలు వెక్కిరిస్తున్నాయి. తగిన నైపుణ్యాలు లేని యువతతో నిరుద్యోగ సమస్యలు పెరిగి సమ్మిళిత ఆర్థిక అభివృద్ధి, సమానత్వ భావనలు పలుచబడతాయి. పౌర సమాజ సుస్థిరాభివృద్ధికి, ఆరోగ్యకర సమాజ స్థాపనకు నైపుణ్య యువత మాత్రమే పునాది అవుతారు. బహుళ జాతి కంపెనీలు (ఎంఎన్‌సిలు) లేదా పరిశ్రమలు కోరుతున్న నైపుణ్యాలను నేటి విద్యాలయాలు బోధిస్తూ, తగు శిక్షణలు ఇవ్వాలి. 2014లో ఐరాస తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 15 జూలై రోజున "ప్రపంచ యువత నైపుణ్యాల దినోత్సవం (వరల్డ్ యూత్ స్కిల్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది. నేడు మనం 10వ ప్రపంచ యువత నైపుణ్యాల దినం జరుపుకుంటున్న వేళ 2025 ఇతివృత్తంగా "కృత్రిమ మేధ, డిజిటల్ నైపుణ్యాల్లో యువత సాధికారత" అనబడే అంశాన్ని తీసుకున్నారు. నేడు ప్రపంచం 4వ పారిశ్రామిక విప్లవం సాకారం కావడానికి "ఏఐ, సాంకేతిక, వృత్తి విద్య మరియు శిక్షణ" రంగాలు నడుం బిగిస్తే నేటి యువత రేపటి పరిశ్రమలో పనిచేయడానికి సిద్ధం అవుతారు.

# కుక్కలు,పందులు,కోతుల బెడదల నుండి ప్రజలను కాపాడండి

**రోడ్లపై ప్రమాదకరంగా పడుకుంటున్న ఆవులను గోశాలకు తరలించండి..**
**మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన ఎంసిపియు నాయకులు**



**బెల్లంపల్లి,జూలై14(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో కుక్కలు,పందులు,కోతుల, బెడద నుండి ప్రజలను కాపాడాలని మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ కి ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...బెల్లంపల్లి పట్టణంలో కుక్కలు,కోతుల బెడద చాలా ఎక్కువైందని గతంలో కూడా ఎన్నో సార్లు వినతి పత్రాలు ఇచ్చిన కూడా పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా మీ హయాంలో నైనా పట్టించుకోని బెల్లంపల్లి పట్టణంలో ఉన్న ప్రజలను కాపాడాలని కోరారు.కుక్కలు,చిన్నపిల్లల నుండి పెద్దవారి దాకా ఎంతో మందిని కరిచి గాయాలు చేస్తే చాలామంది పట్టణ ప్రజలు ఆసుపత్రుల పాలయ్యారని అదేవి ధంగా కోతులు ఇళ్లలోకి చొరబడి గాయాల పాలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆవులు నడి రోడ్ల పైన పడుకొని ఉండటం వలన ఆవులు ఎటు జరగడం లేకపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.వెంటనే రోడ్లపై పడుకుంటున్న ఆవులను గోశాలకు తరలించాలని కుక్కలు పందుల, కోతుల పట్ల ఇబ్బందులు పడుతున్న ప్రజలను కాపాడాలని ఎంసిపిఐయు పార్టీ తరఫున విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్ ఆకాష్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ గోదాంలో ఆకస్మిక తనిఖీ చేసిన బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జ్




**బెల్లంపల్లి,జూలై14(సూర్యరేఖ)** బెల్లంపల్లి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ దగ్గరలోని భారత్ గ్యాస్ గోదాంలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.సేఫ్టీ ప్రికాషన్స్ సరిగ్గా ఉన్నాయా అని చెక్ చేయడం జరిగింది.ఎక్స్పైరీ ముగిసిన ఇన్స్ట్రుమెంట్స్ ను గుర్తించడం జరిగింది.ఈవిధంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అన్నీ సరిగ్గా ఉండేలా చూడాలని యజమానానికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్





**బెల్లంపల్లి,జులై14 (సూర్యరేఖ)** కన్నెపల్లి మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు.భీమిని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో వనమోత్సవం కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని గుర్తుచేస్తూ పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.అనంతరం భీమిని మండల కేంద్రం నుండి మంచిర్యాల జిల్లా కేంద్రానికి బస్ సర్వీస్ ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...భీమిని నుండి మంచిర్యాల జిల్లా కేంద్రానికి బస్ సర్వీస్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.ఈ బస్ సర్వీస్ ద్వారా ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని,ఇది చాలా సంతోష కరమైన విషయం అని పేర్కొన్నారు. అనంతరం భీమిని మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో ఎండోమెంట్ తో నిర్వహించిన శివకేశవ ఆలయ ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధులు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు దేవర శ్రీనివాస్ సత్కారం,అభినందనలు



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై14(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమింపబడిన ఎన్. రామచంద్రరావును బిజెపి అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రామచంద్రరావును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...పార్టీ ఆదేశాలను తూచా తప్పక పాటిస్తూ,భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ,పార్టీని ప్రజలకు చేరువ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నగర మాజీ కార్యదర్శి అన్ను యాదవ్,వెంకటేష్ సాగర్,తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్స్ పై ప్రత్యేక ఫోకస్





**వర్షాకాల ముందస్తు సీసీ రోడ్స్ పై ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్ ప్రారంభించిన రజిత పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై14(సూర్యరేఖ)** సిసి రోడ్స్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాలనీలలో సీసీ రోడ్లపై ఏర్పడిన గుంతలను రోడ్ సేఫ్టీ డ్రైవ్ ద్వారా అరికట్టొచ్చని పేర్కొన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలమేరకు రాబోయే వర్షాకాలంలో ఉప్పల్ లో చేపట్టిన ముందస్తు వర్షాకాల ప్రత్యేక రోడ్ సేఫ్టీ డ్రైవ్ ను కార్పొరేటర్ మందుముల రజితపర మేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉప్పల్ గణేష్ నగర్ లో రోడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కాలనీలోని రోడ్ల మరమ్మత్తును సకాలంలో పూర్తి చేసి వాహనదారులకు ఇబ్బంది కలవకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్ నాయక్ ఏ.ఈ. రాజ్ కుమార్,కొంద్ర హనుమంతు సత్యపాల్ రెడ్డి,గణేష్,శేఖర్,సత్తార్, అంజిరెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,పద్మావతికాలనీ అధ్యక్షుడు,శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి,రంగుల శేఖర్ పాల్గొన్నారు.

## నవరత్న ఇండోరియా దర్బార్ మైసమ్మ అమ్మవారి ఘటం ఊరేగింపు..



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 14(సూర్యరేఖ)** ఆషాడమాసం బోనాలను పురస్కరించుకుని సంస్కృతి సంప్రదాయాల ప్రకారం కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారి ఘటాల ఊరేగింపు సోమవారం కన్నుల పండుగగా కార్వాన్ పరిసర ప్రాంతాల బస్తీలలో ఊరేగించారు.ఉత్సవమూర్తిని తలపై పెట్టుకుని పురవీధుల్లో మేళా తాళాలతో అమ్మవారిని ఊరేగించారు. ఆలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు పురవీధుల గుండా సాగింది. భక్తులు అడుగడుగునా అమ్మ వారికి నీరజనాలు పలికారు. ఘటాల ఊరేగింపుకు స్వాగతం పలుకుతూ మహిళలు ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను తీర్చుకున్నారు.దారిపొడవునా మహిళలు బిందెలతో నీళ్లు పోస్తూ అమ్మవారికి స్వాగతం పలికారు.కార్యక్రమంలో భాగంగా కార్వాన్ దర్బార్ మైసమ్మ అమ్మవారు ఘటం ఊరేగింపులో శ్రీపరశురామ సేవా మండల వ్యవస్థాపక అధ్యక్షులు నవరత్న ఇండోరియా,రాజు అమ్మవారి సేవలో పాల్గొన్నారు.

## పవన్ వర్సెస్ ప్రకాష్ రాజ్

**బెంగళూరు :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ లేటెస్ట్ కామెంట్స్ సోషల్ మీడియాలో ప్రకంపనలు రేపుతున్నాయి. హిందీని రాజభాష అన్న పవన్ కళ్యాణ్.. దాన్ని ఆదరిస్తే తప్పేంటని అన్నారు. పవన్ కళ్యాణ్ కామెంట్స్ పై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు సమర్థిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. నటుడు ప్రకాష్ రాజ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పవన్ కళ్యాణ్ కి ఘాటైన కౌంటర్ ఇచ్చారు.గచ్చిబౌలి స్టేడియం వేదికగా 'రాజభాష విభాగం స్వర్ణోత్సవ సమ్మేళం' జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయన తన ప్రసంగంలో తెలుగు భాష తల్లి అయితే? హిందీ పెద్దమ్మ వంటిది. మాతృభాష ఇంట్లో కుటుంబ సభ్యులతో మాట్లాడుకోవడానికే, బయటకు వెళితే హిందీ భాష కావాలి అన్నారు. తెలుగు చిత్రాలు హిందీలో ఆదరించబడుతున్నాయి. అలాంటప్పుడు హిందీని మనం ఆదరిస్తే తప్పేంటి.. అని చెప్పుకొచ్చారు. తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు హిందీని నిర్బంధం చేయడాన్ని వ్యతిరేకిస్తున్న క్రమంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు చర్చకు తెరలేపాయి.పవన్ కళ్యాణ్ హిందీ భాషను సమర్థిస్తూ చేసిన కామెంట్స్ పై సోషల్ మీడియాలో చర్చ మొదలైంది.బీజేపీ పార్టీకి పూర్తి అనుకూలంగా మారిన పవన్ కళ్యాణ్.. వారిచ్చిన స్క్రిప్ట్ ఫాలో అవుతున్నారని, గతంలో ఈయనే గో బ్యాక్ హిందీ అనే నినాదం చేశాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుబట్టాల్సిన అవసరం లేదు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుండెలో పెట్టి చూసుకుంటాం





**ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన..**
**మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు**

**నిజాంపేట,జూలై14(సూర్యరేఖ)** మండలంలోని జద్చెరువు తాండ గ్రామంలో ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ మోహన్ నాయక్ సోమవారం మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు మాట్లాడుతూ...పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్న మోహన్ నాయక్ రాజకీయంలోకి రావడం చాలా శుభ పరిణామం ఇలాంటి సేవలు మరిన్ని చేస్తూ ముందుకు సాగాలని ఆయన కోరారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు.కొంతమంది పార్టీలకు వస్తూ మళ్లీ వెళ్లిపోతున్నారని,ఇదంతా ప్రయాణంలో కొంతమంది బస్సు ఎక్కడ మరి కొంతమంది బస్సు దిగడం జరుగుతుంటుందని నాతో సేవ చేసేందుకు కలిసి రావడం మంచి వారు నాతో ఉండడం చాలా సంతోషమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటామని మెదక్, రామయంపేట నియోజకవర్గ ప్రజలు మైనంపల్లి కుటుంబానికి బిక్ష పెట్టారని వారిని కడుపులో పెట్టి చూసుకుంటామని ఆయన తెలిపారు. మైనంపల్లి కుటుంబం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని ఏడుపాయల వనదుర్గ మాత అమ్మవారినీ ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి దర్శించుకోలేరని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పిలిపించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి 35 వేల కోట్ల నిధులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 29 వేల కోట్ల రూపాయలు మెదక్ చర్చికి కేటాయించడం జరిగిందని తెలిపారు.బీఆర్ఎస్ అంటే అవసరానికి వాడుకొని అవసరం తీరాక వదిలి పెట్టే వారని ఆంధ్రా వాళ్లతో స్నేహం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ కాదని ఆయన ప్రశ్నించారు.మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి చేయడం పార్టీ వ్యక్తి గతంగా మాట్లాడితే ఎంతటి వారైనా సరే వారిపై దాడులకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. ఈనెల17న మెదక్ జిల్లా కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షులు ఇన్చార్జి మంత్రి వివేక ఆధ్వర్యంలో డాక్టర్ మోహన్ నాయక్ తో పాటు సుమారు 2000 మందిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరుగుతుందన్నారు.రానున్న స్థానిక ఎన్నికలు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరవేశాల ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ నాయక్ మాట్లాడుతూ. రానున్న రోజుల్లో మైనంపల్లి హనుమంతరావు సూచనల మేరకు పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఉండి పార్టీలో పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అమరసేనా రెడ్డి,రామయంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి, నసీరుద్దీన్ పంజా మహేందర్ కొమ్మాట సత్యనారాయణ చంద్రపాల్ నాగరాజు దేమే యాదగిరి,కొమ్మాట బాబు,ఆకుల బాలయ్య బాజా రమేష్,రవీందర్ రెడ్డి,సామల మహేష్ జిల్లా యూత్ అధ్యక్షులు పరుశురాం గౌడ్, మండల యూత్ అధ్యక్షులు రామచంద్రనాయక్ అంజిరెడ్డి శ్రీనివాస్ నాయక్,రిషికేష్,లక్ష్మణ్ గౌడ్, మెట్టు వెంకట్,శ్రీశైలం, నవనీత్ గుప్తా లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత ఇసుక అందించడంలో ప్రభుత్వం విఫలం


**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక పంపిణీ చేయాలి..**
**నిజాంపేట మండల బిజెపి నాయకుల డిమాండ్**

**నిజాంపేట,జూలై14(సూర్యరేఖ)** ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇచ్చిన ఇసుక,కంకర లేక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని నిజాంపేట మండల బిజెపి అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ...నెల రోజుల కింద వెయ్యి రూపాయలకు టన్నుకు వచ్చే ఇసుక నేటి రోజున రూ.2500 టన్ను కంకర రూ.5 వేల నుండి రూ.10వేల చొప్పున దళారులు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.ఇట్టి విషయంపై ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం దళారులకు మద్దతుగా ఉన్నట్లుగా వ్యవహరిస్తుందని అని అర్థం చేసుకోవచ్చన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఇసుక దళారుల మీద చర్యలు తీసుకోవాలని,అలాగే ఇల్లు కట్టుకునే వారికి ఉచితంగా ఇసుక అందించేలా



చూడాలని నిజాంపేట మండల భారతీయ జనతా పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమం తీసుకొచ్చి మా మండలం నుండి వెళ్తున్న లారీలను అడ్డుకొని మండలంలో ఇల్లు కడుతున్న పేద ప్రజలకు అట్టి ఇసుకను పంపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి,మండల ఉపాధ్యక్షులు సిద్దిరాంరెడ్డి సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్ సంజీవ్ వెంకట గౌడ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన జి.రాజు




**ఉప్పల్,జూలై14 (సూర్యరేఖ)** ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ గా జి.రాజు సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ డిప్యూటీ కమిషనర్ గా పనిచేసిన జి.ఆంజనేయులు సికింద్రాబాద్ సర్కిల్ -29కి బదిలీ అయ్యారు. మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ గా పనిచేస్తున్న జి.రాజును ఉప్పల్ కు అధికారులు బదిలీ చేశారు. పదవీ బాధ్యతలు చేపట్టిన రాజు గతంలో వరంగల్, గద్వాల్,సికింద్రాబాద్ ప్రాంతాలలో దీర్ఘకాలికంగా పనిచేసిన అనుభవం ఉంది.మల్కాజ్గిరి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా నాలుగు సంవత్సరాల పాటు సుదీర్ఘంగా పనిచేశారు.నూతన బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ రాజు మాట్లాడుతూ...ప్రజలు తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని,పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా పనిచేస్తానన్నారు.టౌన్ ప్లానింగ్,రెవెన్యూ విభాగం,పారిశుద్ధ్య విభాగం ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా కానీ తన 9154899636 ఫోన్ నెంబర్ లో సంప్రదించి సమస్యలను వివరించాలని సూచించారు.

## నాంపల్లి మార్కెట్ ప్రాంతంలో ఓ ఇంటిలో అస్థిపంజరం...



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై14(సూర్యరేఖ)** హబీబ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాంపల్లి మార్కెట్ వద్ద ఉన్న పాడుబడిన ఓ ఇంట్లో మనిషి అస్తిపంజరం లభ్యమయ్యింది.స్థానిక చిన్నారులు క్రికెట్ ఆడుతున్నప్పుడు బాలు ఆ బిల్డింగ్లో పడింది.ఓ బాలుడు అందులోకి దూకి చూడగా దుర్వాసన వచ్చింది.తొంగి చూడగా అందులో అస్థిపంజరాన్ని గమనించి స్థానికులు తెలిపారు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లారు.సంఘటన స్థలానికి సౌత్ వెస్ట్ జోన్ డిసిపి చంద్రమోహన్ వెళ్లి పరిశీలించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అస్తిపంజరం ఎవరిది అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.గత ఏడు సంవత్సరాలుగా ఇంట్లో ఎవరూ లేరని,ఇంటి ఓనర్ విదేశాలలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ 18వ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**ఉప్పల్,జూలై 14 (సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్ భరత్ నగర్‌లో లోని శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...డివిజన్‌లోని ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని తల్లి దేవికి ప్రార్థించానని తెలిపారు.దేవాలయ అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు.ఈ వేడుకలో బీజేపీ నాయకులు శాగ రవీందర్,కాలనీ అధ్యక్షులు లక్ష్మణ్, రామ్‌రెడ్డి,తాళ్ల మంగగౌడ్,బాబా,జానయ్య,రమేష్, తదితరులు పాల్గొన్నారు.


## 13వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్



**బెల్లంపల్లి,జూలై14(సూర్యరేఖ)** 13వ వార్డు గంగారంనగర్ ఏరియాలోని బోర్వెల్ కు మోటార్ బిగించి పైప్లైన్ కలెక్షన్ ఇంటింటికి ఇప్పించడం జరిగింది.పైప్ లైన్ కోసం ఆర్థికంగా సహకరించిన మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ కి బస్తీ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ శాలువాతో సన్మానించడం జరిగింది.అలాగే బస్తీ ప్రజలు మాట్లాడుతూ...ఏ అవసరం ఉన్న మాకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తున్నారని,అందుకని ఈసారి ఎలక్షన్లలో మళ్లీ భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఖదీర్ వెంకట యాదవ్ ఖలీల్,సాయి కిరణ్,13వ వార్డు బస్తీ కాంగ్రెస్ నాయకులు కమల్,ఆనంద్,రాములు,పర్ష నాయక్,నాందేవ్ కుమార్,దుర్గం నాగేష్,మాచర్ల గట్టయ్య, నాగనావేణి, నరేష్,సంతోష్,కొండయ్య, మల్లేష్,సందీప్,యాకూబ్,అంజి మేస్త్రి మహంకాళి బాపు వీరయ్య,జావిద్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టార్ యూనిసెక్స్ సెలూన్ ను లాంఛనంగా ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్






**ఉప్పల్,జూలై14 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని బ్యాంక్ కాలనీ ప్రధాన రహదారిలో మహమ్మద్ జావిద్ ఏర్పాటుచేసిన స్టార్ యూనిసెక్స్ సలూన్ ని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ. మహమ్మద్ జావిద్ బ్యాంక్ కాలనీలో ఏర్పాటు చేసిన స్టార్ యుని సెక్స్ సెలూన్ నాలుగో బ్రాంచ్ కి అభినందనలు తెలుపుతూ వారు స్టార్ ఫుట్వేర్,స్టార్ ఫిట్నెస్ జిమ్ లో కూడా ఏర్పాటు చేసుకుంటూ అంచలంచెలుగా ఎదుగుతున్నారని దీనితో పాటు వారి సంపాదన నుండి స్టార్ ఫౌండేషన్ పేరుతో పేద ప్రజలకి,అనాధ పిల్లలకి ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందిస్తున్నారని వారిని అభినందించారు.వారికి ఆ భగవంతుడు ఇంకా అభివృద్ధి చెందే విధంగా ఆశీర్వదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కోకొండ జగన్ ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్ ఫరూక్,శ్యామ్,బంటి గౌడ్, బిరపగడ్డ బాలు, తదితరులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు బింగి రాజయ్యకు ఘనంగా నివాళులర్పించిన బింగి బన్నాల





**ఉప్పల్,జూలై14(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ సోషల్ మీడియా అధ్యక్షులు బింగి శ్రీనివాస్ తండ్రి కీర్తిశేషులు బింగి రాజయ్య ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి పూలమాలతో నివాళులర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోకుండా జగన్,బాణాల నారాయణరెడ్డి మాస శేఖర్,కోల రవికుమార్ గౌడ్, రామాంజనేయులు,ముద్దం శ్రీనివాస్ యాదవ్ పార్నంది నర్సింగ్ రావు రామచందర్ బాలకృష్ణగౌడ్, గణేష్ బాలు శ్యామ్ బంటి గౌడ్, బిరపగడ్డ బాలు, వరుణ్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు ఆడేపు రమేష్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన యువకులు






ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి

**ఉప్పల్,జూలై 14 (సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ శాంతినగర్ లో బిజెపి నాయకులు ఆడెపు రమేష్ ఆధ్వర్యంలో 30 మంది యువకులు బిజెపిలో చేరారు.ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణింద్ర అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మోడీ 11సంవత్సరాల సుపరిపాలన వీడియో ప్రదర్శిస్తూ ప్రజలకి కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి తెలియజేస్తూ ప్రదర్శించడం జరిగింది. అనంతరం యువకులను శిల్పారెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు ధర్మారెడ్డి,ఈగ లక్ష్మీనారాయణ లు పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ. నరేంద్రమోడీ నాయకత్వం బలపరిచే విధంగా ఇంకా ముందు ముందు యువకులు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతారని,అలాగే ఉప్పల్ బిజెపి ఎల్లవేళలా ప్రజలకి అండగా నిలుస్తుందని తెలిపారు.ప్రజల సమస్యలపై నిరంతరం కృషి చేస్తారని,కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని అన్నారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ తరపున గుర్తింపు ఉంటుందన్నారు.రానున్న రోజుల్లో ఉప్పల్ డివిజన్ మరింత బలోపేతంగా చేస్తామని అన్నారు. ఉప్పల్ గడ్డ బిజెపి అడ్డగా మారుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్, నామ శ్రవణ్ కుమార్ కోశాధికారి దువ్వల రమేష్, సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మచారి,పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్,శ్రీధర్ గుప్తా అంజిరెడ్డి మద్దెల పద్మ,విజయ్ వినోద్ జయరాం వెంకట్ నవీన్, వినయ్ పార్టీలో చేరిన వారు లవకుశ కుమార్ చరణ్ తేజ్,సూరజ్ కుమార్ సునీల్ అనిల్ కృష్ణ,ఉమేష్, బబ్లు రామానుజన్ జనార్ధన్ రాము సందీప్,కిషన్ కుమార్,శీను,పవన్ కుమార్, స్వామి,నితిన్ కుమార్ యాదవ్ విజయ్ సూరజ్ సాయి తదితరులు పార్టీలో చేరారు.

## ఏడు గుడుల పోచమ్మ ఆలయం బోనాలకు మాజీ మంత్రి మహమూద్ అలీని ఆహ్వానించిన ఆనంద్ కుమార్ గౌడ్

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై14(సూర్యరేఖ)**నాంపల్లి నియోజకవర్గంలోని ఏడు గుడుల పోచమ్మ ఆలయంలో ఈనెల 20వ తేదీన జరగనున్న ఆషాఢ మాస బోనాల పండుగ ఉత్సవాలకు రావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీని నాంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ సిహెఫ్ ఆనంద్ కుమార్ గౌడ్ బృందంతో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఏడు గుడుల పోచమ్మ బోనాల పండుగకు రావలసిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్ అగర్వాల్,శ్రీను లు పాల్గొన్నారు.



## భారత దేశంలోని రూ.12 కోటలకు యునెస్కో ప్రపంచ వారసత్వ హెూదా..

పడాల అనంత కృష్ణ



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 14(సూర్యరేఖ)** భారత దేశంలో గల 12 కోటలకు యునెస్కో ప్రపంచ వారసత్వ హెూదా లభించడం భారతీయులందరికీ గర్వకారణమని భారతీయ జనతా పార్టీ అనుబంధ బీజేవైఎం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శివశంకర క్రాంతి సేవ సమితి అధ్యక్షులు పడాల అనంత కృష్ణ అన్నారు.ఈ సందర్భంగా కార్వాన్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో పడాల అనంత కృష్ణ మాట్లాడుతూ. ఛత్రపతి శివాజీ మహారాజ్ నిర్మించిన 12 కోటలు ఇప్పుడు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయని,ఇది భారతీయులందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కోటల జాబితాలో మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ ప్రతాప్‌గఢ్ పన్హాల శివనేరి లోహ్‌గఢ్ సల్హేర్ సింధుదుర్గ్ సువర్ణదుర్గ్,విజయదుర్గ్,మరియు ఖండేరి,తమిళనాడులోని గింగీలో ఒకటి ఉన్నాయన్నారు.

## ఎన్ హెచ్ఆర్ సి జిల్లా చైర్మన్ గా శ్రీపతి రాములు



**మంచిర్యాల,జులై14(సూర్యరేఖ)** నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గా నస్పూర్ (శ్రీరాంపూర్)పట్టణానికి చెందిన శ్రీపతి రాములుగౌడ్ నియామకమయ్యారు.ఈ మేరకు రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆయనకు ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా శ్రీపతి రాములుగౌడ్ మాట్లాడుతూ. సంస్థ నియమ,నిబంధనలు పాటిస్తూ,సంస్థ లక్ష్యాల కోసం పని చేస్తానని,ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్తానని,ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూస్తానని తెలిపారు.ప్రతి పేదవాడికి న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని,పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని తెలిపారు.శ్రీరాంపూర్ కు చెందిన శ్రీపతి రాములుగౌడ్ కు అత్యుత్తమమైన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ మంచిర్యాల జిల్లా చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా పలువురు అధికారులు,రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు అభినందనలు తెలిపారు.

## బెల్లంపల్లి మండల పాఠశాలలను ఆకస్మికగా తనిఖీ చేసిన బెల్లంపల్లి జడ్జీ








**బెల్లంపల్లి,జూలై14 (సూర్యరేఖ)** బెల్లంపల్లి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జ్ బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్స్ దగ్గర లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందుతుందా లేదా అని పాఠాలు సరిగ్గా బోదిస్తున్నారా లేదా అని పాఠశాల ఆవరణలోని పరిశుభ్రత విద్యార్థుల సమస్యలు అన్నీ పిల్లలను అడిగి తెలుసుకొని ప్రిన్సిపాల్‌కి సూచనలు చేయడం జరిగింది. పాఠశాల అంతటా క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులకు న్యాయమూర్తి చాలాబాగా చదువుకోమని మోటివేట్ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# రామాంతపూర్ బాగాయత్ సత్యనగర్ నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి రూ.37 లక్షల నిధులు మంజూరు




**కాలనీ ప్రతినిధులకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై14 (సూర్యరేఖ)** రామంతాపూర్ బాగాయత్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఈపటికె భారీగా నిధులు మంజూరు చేయించినట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నట్టుగా చెప్పారు.అందులో భాగంగానే రామంతాపూర్ సత్యనగర్ లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కు సైతం నిధుల కేటాయింపు జరిగిందన్నారు.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు పరమేశ్వర్ రెడ్డి నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఇదే తరహాలో ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టినట్టుగా తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రఫీక్,వల్లపు శ్రీకాంత్ యాదవ్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ బుల్లెట్ అశోక్, సత్తిరెడ్డి,రవీందర్ రెడ్డి, వెంకట్రావు శివ విద్యావాన్ కృష్ణ ప్రశాంత్ శ్రీనివాస్, నాయక్ అశోక్ ప్రసాద్ రాజు భాస్కర్ నరేష్, సాయిలు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో బీఆర్ఎస్ కు మరో భారీ షాక్




**కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున చేరికలు..**
**ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ వీడుతున్న నేతలు,కార్యకర్తలు**

**ఉప్పల్,జూలై14(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు మరో భారీ షాక్ తగిలింది.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే కాంగ్రెస్ లోకి చేరికలు..**
**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**

రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం వంటి అంశాలతోనే కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు.సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో గట్టు ఇందిరా (మాజీ వార్డ్ మెంబర్)తో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ ఏ.బ్లాక్ ఎస్సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ రఫీక్ లూకాస్,వలపు శ్రీకాంత్ యాదవ్ అనిత సత్తి రెడ్డి,బాబురావు,బుల్లెట్ అశోక్ కృష్ణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఎన్టి కాలనీలో అండర్ గ్రౌండ్ బోర్,మంచినీటి సమస్యను పరిష్కరించిన ఆకారపు అరుణ్ పటేల్




**ఉప్పల్,జూలై14 (సూర్యరేఖ)**హబ్సిగూడ డివిజన్ పిఎన్ టికాలనీలో బోర్ మంచినీటి సమస్య అధికంగా ఉందని ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ కు కాలనీ ప్రజలు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన ఆయన సోమవారం బోరు మరమ్మతు చేయించి నీటి వసతిని కల్పించారు. స్వంత డబ్బులతో గత కొన్ని సంవత్సరాల నుండి నీటి బోరు మరమ్మత్తు చేసి త్రాగునీరు అందుబాటులోకి తీసుకువచ్చారు. బోరు, మంచినీటి సమస్యను పరిష్కరించిన ఉప్పల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పాటేల్ కు నిరంతర ప్రజాసేవ స్ఫూర్తికి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేశారు.మీరు చేసిన సహాయం వల్ల బోర్ నీటి సమస్య నుంచి ఉపశమనం కలిగిందని ఇలాంటి మంచి పనులు మరెన్నో చేయాలని ఆకాంక్షిస్తూ,మీ సేవలు ఎప్పటికీ కొనసాగాలని కాలనీవాసులు కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాధర్ చింతల బాబు, అఖిల్, అస్లాం రాఘవ నవీన్ సమీర్,జశ్వంత్,గోపి, వాసు శ్రీను శివ సుమిత్ సాయి పాల్గొన్నారు.

## కలసికట్టుగా పని చేద్దాం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం..



**పాక జ్ఞానేశ్వరి**

**కామారెడ్డి,జూలై 14(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు.కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇన్చార్జ్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేన్,ఉప్పల్ శ్రీనివాస్ గుప్తా,లను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం ఆమె మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంక మోగిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.జుక్కల్ బాన్సువాడ ఎల్లారెడ్డి శాసనసభ్యులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ నాయకత్వంలో కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఆమె అన్నారు.

## అలాయ్ బలాయి కార్యక్రమానికి రండి..



**కామారెడ్డి,జూలై 14(సూర్యరేఖ)** ఈనెల 27న నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలై భళాయి కార్యక్రమానికి రావాలని కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూరు మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం వారు ఆహ్వానించారు.భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన కార్యక్రమానికి హాజరవుతానని మాజీ ఎంపీపీ బైండ్ల సుదర్శన్ తెలిపారు.అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొంద రాజకుమార్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టన్ బాలరాజ్,జిల్లా గౌరవ అధ్యక్షులు గ్యార చంద్రం, ఏఐఏవైఎస్ మాచారెడ్డి,మండల అధ్యక్షులు మారుపాక లక్ష్మీరాజ్యం బిబిపేట మండల ఉపాధ్యక్షులు రొడ్డ రాజు,కామారెడ్డి పట్టణ జనరల్ సెక్రెటరీ రవితేజ,సదాశివనగర్ ప్రధాన కార్యదర్శి బోనుల రాజుశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుపై విమర్శలు సరికాదు..

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్**



**ఉప్పల్,జూలై14 (సూర్యరేఖ)** నిరు పేదల కోసం నిత్యం తప్పించే మంథని ఎమ్మెల్యే మంత్రి శ్రీధర్ బాబును విమర్శిస్తే ఊరుకునేది లేదని రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ హెచ్చరించారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబుపై పుట్ట మధు అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.మంథని ప్రజలు ఆదరించడం వల్లనే శ్రీధర్ బాబు ఐదుసార్లు ఎమ్మెల్యేగా,రెండు సార్లు ఎమ్మెల్యే,విప్ పని చేశారని, రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు.శ్రీధర్ బాబు ప్రతి గ్రామంలో ప్రజలకు సేవ చేయడంతో పాటు వారికి ఏ సమస్య వచ్చినా వెంట నిల బడుతున్నాడన్నారు. మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్న ఆయనపై కేసు నమోదు చేయాలన్న పుట్ట మధుపై ప్రభుత్వం కట్టే చర్యలు తీసుకోవాలని గడ్డం రవికుమార్ డిమాండ్ చేశారు.

## ఈనెల 20న హరిహర వీరమల్లు ప్రీరిలీజ్ ఈవెంట్.

**గాంధీ నాయక్.**





**కామారెడ్డి,జూలై 14(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన హరిహర వీరమల్లు ప్రీరిలీజ్ ఈవెంట్ ఈనెల 20 న విశాఖపట్నంలో చిత్ర బృందం నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు గాంధీ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శక ధీరుడు రాజమౌళి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హాజరవుతున్నట్లు గాంధీ నాయక్ తెలిపారు.కామారెడ్డి నుండి విశాఖపట్నంకు నేరుగా రైలు ఉన్నాయని అందుబాటులో ఉన్న అభిమానులు రావాలని ఆయన అభిమానులకు పిలుపునిచ్చారు.

## గత ప్రభుత్వ తప్పిదాన్ని సరిచేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకి బంగారు బాటలు వేసిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం







**రాజేంద్రనగర్,జూలై14 (సూర్యరేఖ)** మూడేళ్ల క్రితం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ పరిధిలో ఏర్పాటైన కోరుట్ల వ్యవసాయ కళాశాలకు చెందిన 93 మంది విద్యార్థులని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని పొలాస (జగిత్యాల) వ్యవసాయ కళాశాలకి బదిలీ చేసే కార్యక్రమం సోమవారం పూర్తి అయింది.పొలాస (జగిత్యాల)వ్యవసాయ కళాశాల వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె.ఝాన్సీరాణి,డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ చల్లా వేణుగోపాలరెడ్డి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ భారతీ నారాయణ భట్,టగ్స్వరేయ్స్ అదనపు కార్యదర్శి ఎన్.కిరణ్మయి,సంయుక్త కార్యదర్శి పీఎస్ఆర్ శర్మ,లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కోరుట్ల టగ్స్వరేయ్స్ విద్యార్థులని పొలాస (జగిత్యాల) కళాశాల విద్యార్థినిలు గులాబీ పూలు అందించి ఆత్మీయంగా స్వాగతించారు. కళాశాల బోధన సిబ్బంది పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కోరుట్ల కళాశాల విద్యార్థుల భవిష్యత్ సోమవారం నుంచి వ్యవసాయ విశ్వవిద్యాలయం చేతుల్లో బంగారు బాటలు పరుచుకోనుందని వక్తలు పేర్కొన్నారు.ఈ ప్రక్రియ విజవంతం కావడం వెనుక వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య కొన్ని నెలలుగా తీవ్ర కసరత్తు చేస్తున్నాడు.ఒక సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోరుట్ల టగ్స్వరేయ్స్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారిని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోకి బదిలీ చేయవలసిందిగా సూచించారు. ఆనాటి నుంచి అల్దాస్ జానయ్య,టగ్స్వరేయ్స్ కార్యదర్శి డాక్టర్ అలుగు వర్షిణి,అనేక దఫాలుగా చర్చించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం టగ్స్వరేయ్స్ ల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేశారు.ఆ కమిటీ అనేక దఫాలుగా సమావేశమై అన్ని కోణాల నుంచి వివిధ అంశాలను పరిశీలించింది. విద్యార్థుల బదిలీకి విధి విధానాల్ని రూపొందించి ఒక నివేదికను సమర్పించింది.ఆ నివేదిక ఆధారంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అకడమిక్ కౌన్సిల్,ఫ్యాకల్టీ బోర్డు, పాలకమండలిలు టగ్స్వరేయ్స్ కోరుట్ల కళాశాల విద్యార్థులని వ్యవసాయ విశ్వవిద్యాలయంకి బదిలీ చేయడానికి ఆమోదం తెలిపాయి.ఆ ప్రక్రియ సోమవారంతో పూర్తి అయ్యింది.గత పాలకుల పొరపాటు నిర్ణయాలతో అగమ్యగోచరం అయిన 93 మంది విద్యార్థుల భవిష్యత్తుని బంగారు మయం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఐఏఎస్ అలుగు వర్షిణి,ఉపకులపతి జానయ్యలకు 93 మంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మంత్రులకు వినతి





**మంచిర్యాల,జులై14(సూర్యరేఖ)** ఉద్యోగులు,టీచర్ల సమస్యలను పరిష్కరించాలని జిల్లాలో పర్యటించిన మంత్రులను టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కోరారు.మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలంలో ఆదివారం పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఐటీ,శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లకు టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి సన్మానం చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై వివరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,టీఎన్జీవో మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ రాంకుమార్ నరేందర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,లక్షట్ పేటయూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ కుటుంబం జైలుకు వెళుతుంది

షబ్బీర్ అలీ



**కామారెడ్డి,జూలై14(సూర్యరేఖ)** ఫోన్ టాపింగ్ కేసులో కేసీఆర్ కుటుంబం జైలుకు వెళుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీమంత్రి షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం బిక్నూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా కుల గణ చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదాని ఆయన అన్నారు.నిజాలు మాట్లాడితే మీడియాపై కేసీఆర్ కుటుంబం దాడి చేస్తుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని షబ్బీర్ అలీ పేర్కొన్నారు.తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా రైతులకు అందించామని రైతులకు బోనస్ గా క్వింటాలికి రూ.500లు బోనస్ అందిస్తున్నామని తెలిపారు.తె లంగాణ రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని,ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మిస్తామని ఆయన తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డు అందిస్తామని కాంగ్రెస్ మాట తప్పే పార్టీ కాదని షబ్బీర్ అలీ అన్నారు.రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు నాకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మిక్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమ్ రెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే..



**కొల్చారం,జులై14(సూర్యరేఖ)** అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన చెక్కులను సోమవారం నర్సాపూర్ నియోజకవర్గంలోని కొల్చారం,చిలప్ చేడ్ మండలాలకు చెందిన పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ముత్యంగారి సంతోష్ కుమార్,మెదక్ డిసిసి వైస్ చైర్మన్ అరిగే రమేష్,నరేందర్ రెడ్డి,గౌరీ శంకర్ గుప్త,రవితేజరెడ్డి,సీనియర్ నాయకులు యాద గౌడ్,చిట్యాల యాదయ్య,బాగారెడ్డి,సందీప్,మల్లేశం, చిట్కుల సురేష్,జగ్గా అశోక్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,సోమ నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామారెడ్డికి మంత్రి సీతక్క..



**కామారెడ్డి,జూలై14(సూర్యరేఖ)** రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి,జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కామారెడ్డి జిల్లాకు మంగళవారం రానున్నారు. ఉదయం 10 గంటలకు తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో వనమహోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొంటారు. 11 గంటలకు ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతి, భూభారతి సమస్యల పరిష్కారం వ్యవసాయ శాఖకు సంబంధించి విత్తనాలు ఎరువుల సరఫరా,ఆయిల్ ఫార్మింగ్ పురోగతి,టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్షించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్లో నిర్వహించనున్న మహిళా సదస్సు కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొననున్నారు. సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాలకు హైదరాబాద్ తెలుగు ప్రయాణం కానున్నారు.ఈ మేరకు అధికారులు మంత్రి పర్యటనకు సంబంధించి ప్రకటన విడుదల చేశారు కలెక్టరేట్ లో ఏర్పాట్లు చేస్తున్నారు. మొట్టమొదటిసారిగా జిల్లాకు రానున్న మంత్రి సీతక్కకు ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధమయ్యారు.

## ఇందిరమ్మ ఇండ్లకు అడ్డుగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ షిఫ్ట్ చేయండి..



**రామాయంపేట,జూలై14(సూర్య రేఖ)** రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అడ్డువస్తున్న సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ పట్టించుకోని విద్యుత్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్లకు సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ అడ్డురావడంతో దిక్కుతోచని స్థితిలో ఐదు కుటుంబాలు లబోదిబోమంటున్నారు.ఇప్పటికైనా దయచేసి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అక్కడినుండి తీసి పక్కకు బిగించి మాకు న్యాయం చేయగల రని మండల రెవెన్యూ అధికారి తహసిల్దార్ రజనీకుమారికి అలాగే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని,తమకు న్యాయం చేయాలంటూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అధికారులను వేడుకుంటు న్నారు.ఈ కార్యక్రమంలో మాస్తి పార్వతి,రంగయ్య,ఫాస్ట్ నర్సింలు,మాస్తి రేణుక కుమార్,మమత,మాస్టర్ నవ్వ తదితరులు పాల్గొన్నారు.

# సింగూరు నీళ్లు విడుదల చేయాలని మెదక్ కలెక్టర్ కు వినతిపత్రం...





**ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,లు**

**కొల్చారం,జూలై14(సూర్యరేఖ)**సింగూర్ డ్యాం నుండి నీటిని వెంటనే ఘనపురం ఆనకట్టకు విడుదల చేసి మెదక్ రైతులను ఆదుకోవాలని నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బట్ జగపతి,ఆరెల్లి మల్లికార్జున గౌడ్,లు కలిసి మెదక్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి హాలులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ...సింగూర్ డ్యాము నుండి వచ్చే నీరు నర్సాపూర్ నియోజకవర్గ,మెదక్ నియోజకవర్గ రైతులకు పంటలు పండించుకోవడానికి ఉపయోగపడతాయని ఆమె అన్నారు.నీరు లేక వరి నారు మడులు ఎండి పోతున్నాయని,నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆమె అన్నారు.వెంటనే సింగూరు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరిసుభాష్ రెడ్డి,కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌరిశంకర్ గుప్తా ముత్యంగారి సంతోష్ కుమార్,మెదక్ మండలం కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గగన్‌పహాడ్ లో వైభవంగా తొట్టెల ఊరేగింపు





**ఆషాఢమాసం బోనాల ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి..**
**తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు**
**ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి..**
**రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జులై14(సూర్యరేఖ)** ఆషాడమాసం బోనాల ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ వెల్లడించారు.సోమవారం బోనాల ఉత్సవాలలో భాగంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోని గగన్‌పహాడ్ లో శివసత్తుల పూనకాలు. పోతరాజుల విన్యాసాలు..జానపద గీతాల మధ్య తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకని ఎమ్మెల్యే అన్నారు. ఆధ్యాత్మికతతోనే శాంతియుత సమాజం నెలకొంటుందన్నారు.అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని అన్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆయన వివరించారు. అమ్మవారి తొట్టెల కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని వెల్లడించారు.ఈ తొట్టెల ఊరేగింపులో వివిధ పార్టీల నాయకులు, బస్తీ ప్రజలు సరికొండ వెంకటేష్ ధనంజయ తలారి అశోక్, రాజు గౌడ్,సూరెడ్డి సంతోష్ కుమార్ రెడ్డి,తలారి శ్రీరాములు,


# ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఈ.వేణుగోపాల్





**రాజేంద్రనగర్,జులై14(సూర్యరేఖ)** ప్రజలు నిరంతరం ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపీ ఏ.బాలాజీ చొరవ చూపడంతో భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఈ.వేణు గోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత మంగళవారం జరిగిన ప్రమాదం గురించి తెలుసుకున్న ట్రాఫిక్ ఏసీపీ ఏ.బాలాజీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.రాజు వెంటనే స్పందించి డివైడర్ కు రేడియం స్టిక్కర్ వేశారు.ఈ సందర్భంగా వారి సహాయ బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వేణుగోపాల్ మాట్లాడుతూ...స్థానికంగా ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు ముందుడుగు వేసి సమస్య పరిష్కారానికి పూనుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## రామాయంపేట మహంకాళి ఆలయ కమిటీ..



GOVERNMENT OF TELANGANA
REVENUE (ENDOWMENTS-II) DEPARTMENT

Memo.No.8398 /Endts.II/A1/2025 Date:14.07.2025

Sub: Revenue (Endowments) Department – Sri Mahankali Temple, Ramayampet (V & M), Medak District – Constitution of Renovation Committee – Regarding.

Ref: From Director of Endowments, Hyderabad, Lr.No.F4/1971/2025, dt:13.03.2025

*****

In the circumstances reported by the Director of Endowments, Hyd., in the reference cited and in exercise of the powers conferred Under Section 146 of Telangana State Charitable and Hindu Religious Institution & Endowment Act 1987, after careful examination in the matter, Government hereby constitute a "Renovation Committee" to Sri Mahankali Temple, Ramayampet (V & M), Medak District for a **period of One (01) Year.**

| Sl. No | Name of the Applicant |
|---|---|
| 1 | Sri Domakonda Yadagiri S/o D.Chinna Illaiah |
| 2 | Sri Marku Gangaram S/o Marku Sattaiah |
| 3 | Sri Pitla Prakash S/o Pittla Ramulu |
| 4 | Smt Bairam Swapana W/o B.Kumar |
| 5 | Smt D.Anitha W/o Sreshailam |
| 6 | Sri Daram Santhosh Kumar S/o D.Ramesh |
| 7 | Sri Booma Kishan S/o Bomma Devaiah |
| 8 | Sri Gundala Lingam S/o Gundala Sailu |
| 9 | Sri Beera Ramchandram S/o Beera Bhagaiah |
| 10 | Sri Mangali Sataiah S/o Mangali Pedda Pendiah |
| 11 | Smt Ramavath Manjula W/o R.Sundar Singh |
| 12 | Sri Samala Ravi S/o S.Masaiah |

3. The Director of Endowments Department, Telangana Hyderabad, shall take necessary action in the matter, accordingly.

SHAILAJA RAMAIYER
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Director of Endowments Department, Telangana, Hyderabad.
All the Members of the "Renovation Committee" through O/o. the Director of Endowments Department, Hyderabad.
Copy to:-
The Deputy Commissioner of Endowments Department, Hyderabad.
The Assistant Commissioner of Endowments Department, Medak District.
The PS to Minister (Endowments), Telangana, Hyderabad.
The PS to Principal Secretary to Government (Endowments), Hyderabad.
SF/SC.

//FORWARDED :: BY ORDER //
SECTION OFFICER

**రామాయంపేట,జూలై 14 (సూర్యరేఖ)** రామాయంపేట మహంకాళి ఆలయ కమిటీ సభ్యులను తెలంగాణ డిప్యూటీ కమిషనర్ నియమించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులుగా దోమకొండ యాదగిరి మర్కు గంగా రాములు పిట్ల ప్రకాష్, బైరన్ సప్న, అనిత,గుడాల లింగం,బీర రామ చంద్రం భూమ కిషన్, రామావత్ మంజుల,మంగలి సత్తయ్య,సామల రవిలను తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. వీరిని నియమించినందుకు మంత్రి కొండా సురేఖకు దామోదర రాజనర్సింహ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహితులకు,మైనంపల్లి హనుమంతరావు,టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## ఐఎన్టీయుసీ కాసీపేట-1 గని పిట్ కార్యదర్శిగా సోగాల కన్నయ్య



**మందమర్రి,జులై14(సూర్య రేఖ)** మందమర్రి ఏరియాలోని కాసీపేట-1 గని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసి) పిట్ కార్యదర్శిగా సోగాల కన్నయ్య నియమితులయ్యారు.ఈ మేరకు పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య,కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ లు పాల్గొని కన్నయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కన్నయ్యలు మాట్లాడుతూ..నా మీద నమ్మకంతో ఫిట్ కార్యదర్శిగా ఎన్నిక చేసిన ఐఎన్టీయూసీ జాతీయ నాయకుడు సంజీవ్ రెడ్డి,యూనియన్ సెక్రెటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి జనక్ ప్రసాద్ యూనియన్ నాయకులు కాంపెల్లి సమ్మయ్య,దేవి భూమయ్య,రాంశెట్టి నరేందర్ యూనియన్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ,యూనియన్ ఆదేశాలను శిరసావహిస్తానని తెలిపారు.రానున్న రోజులలో ఏరియాలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తూ,ఐఎన్టీయూసీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.ఈ కార్య క్రమంలో యూనియన్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ అరాంఘర్ ఫ్లైవోవర్‌పై ప్రేమజంట రన్నింగ్ బైక్‌పై రొమాన్స్..



**రాజేంద్రనగర్,జులై14(సూర్యరేఖ)** ప్రేమ జంటల పబ్లిక్ రొమాన్స్ ఘటనలు ఈమధ్యకాలంలో బాగా పెరిగిపోయాయి. చుట్టూ జనం ఉన్నారు. నడిరోడ్డుపై వాహనంపై వెళ్తున్నామనే సోయి లేకుండా ప్రవర్తిస్తున్నారు. పబ్లిక్ గానే హద్దులు మీరి గాల్లో తేలుతూ ముద్దుల వర్షం కురిపిస్తున్నారు. బైకులు,కార్లలో వెళ్తూ అందరూ చూస్తున్నా సిగ్గులేకుండా అదేదో ఫ్యాషన్ అన్నట్లుగా బహిరంగంగానే రొమాన్స్ చేస్తూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నారు.తాజాగా హైదరాబాద్ రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అలాంటిదే మరో ఘటన జరిగింది. అరాంఘర్ ఫ్లైవోవర్‌పై ఆదివారం రాత్రి ఓ ప్రేమ జంట బరితెగించింది.రన్నింగ్ బైక్‌పై ప్రమాదకరంగా కూర్చుని రొమాన్స్ చేసింది.యువతిని పట్రోల్ ట్యాంకుపై తనవైపు తిప్పి కూర్చోబెట్టుకుని యువకుడు బైకు నడిపాడు.రన్నింగ్ బైకుపై ఇద్దరూ ముద్దుల్లో మునిగితేలారు.రోడ్డుపై వాహనాల రాకపోకలు సాగుతున్నా ఆ జంట పట్టించుకోలేదు. వారి రొమాన్స్‌ను వెనుకాల మరో వాహనంలో వెళ్తున్న వాళ్లు మొబైల్‌లో రికార్డు చేశారు. దాంతో ఆ ప్రేమ జంట రొమాన్స్‌కు సంబంధించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఆ వీడియోపై నెటిజన్‌లు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. రన్నింగ్ బైక్‌పై ఇలాంటి స్టంట్‌లు ప్రమాదకరమని,పబ్లిక్‌గా రొమాన్స్ చేయడం కరెక్ట్ కాదని మండిపడుతున్నారు..

# బోనాల ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్,జులై14(సూర్యరేఖ):** ఆషాఢమాసం బోనాల ఉత్సవాల్లో పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ నియోజక వర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ లో ఆషాడమాసం బోనాల ఉత్సవాలను భాగంగా పలు ఘటాల ఊరేగింపు ఫలహారం బండి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. బోనాల ఉత్సవాల్లో దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ప్రజలందరి కీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాల తో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన వివరించారు. అమ్మవారి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. స్థానికంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ మేరకు ఆలయాల కమిటీ సభ్యులు అధికారులతో సమన్వయం చేసుకొని పని చేయడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,ముఖ్య నాయకులు స్థానిక యువకులు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓ నాయకుడి అరచేతిలో ఐటిఐ కళాశాల

**ఉన్నతాధికారులను మచ్చిక చేసుకుని తన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తన కాంటాక్ట్ బేసిక్ ఉద్యోగులతో కళాశాలలో రాజరికం**



**ఆదిలాబాద్,జులై14(సూర్య రేఖ):** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో ఎన్ని అవకతవకలు జరిగినా ఉన్నతాధికారులు స్పందించడం లేదనే ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.ఎందుకంటే దీని వెనకాల కథ చాలా ఉందంటూ స్థానికులు అంటున్నారు.దాదాపు పది సంవత్సరాల నుండి ఓ మాజీ కాంగ్రెస్ రాజకీయ నాయకుడు చైర్మన్ గా వ్యవహరిస్తూ ఉన్నతాధికారులైన ఆర్ డిడి,గతంలో ఐటిఐకు సంబంధించిన కమిషనర్ ను మచ్చిక చేసుకొని అధికారులే తమ మాట వినేటట్టు మలుచుకొని ఐటిఐ కళాశాలలో కాంట్రాక్ట్ బేసిక్ పై ఉద్యోగులను నియమించి ఒక్కొక్కరి వద్ద నుండి రూ. 1.5 లక్షల నుంచి,రూ. 2 లక్షల దాకా డబ్బులు వసూలు చేసి అతనికి సంబంధించి సమాచారం ఇచ్చే వ్యక్తులను ఉద్యోగాలు ఇప్పించి ఐటిఐ కళాశాల తమ ఆధీనంలో నడుచుకునేటట్టుగా చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఐటిఐ కళాశాలలో స్టాఫ్ లేకపోవడంతో కాంటాక్ట్ బేసిక్ వారిని నియమించి అర్హత లేనటువంటి ఒక డ్రెస్ మేకింగ్ స్త్రీను డ్రెస్ మేకింగ్ గా నియమించి విద్యార్థులకు బోధన అందించడంపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన జన్నారం ఐటిఐ కళాశాలకు మాత్రం స్వాతంత్రం రాలేదు అన్న తతంగంలా దాదాపు పది సంవత్సరాలుగా తన ఆధీనంలోకి తీసుకొని అధికారులను మచ్చిక చేసుకుని ఓ నాయకుడు ఆ కళాశాలను అక్రమాల అడ్డగా మార్చాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్ని ఆరోపణాలు వస్తున్న అక్రమాలపై పత్రికలలో కథనాలు వస్తున్న ఉన్నతాధికారులు స్పందించరు ఎందుకంటే దీని వెనకాల కథ వేరేగా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే సైతం ఐటిఐ కళాశాలను మళ్లీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించి అదే తతంగాన్ని కొనసాగించడానికి ఈ నాయకుడు పలు విశ్వప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.ఇన్ని అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు స్పందించకపోవడం ఈ రాజకీయ నాయకుడి హయాంలో ఈ కళాశాలపై ఇన్ని కథనాలు వస్తూ ఉంటే చైర్మన్ పదవిని ఆశించి మళ్లీ బాధ్యతలు స్వీకరించినట్లయితే అది ఒక కళాశాల కాకుండా అక్రమాల అడ్డగా మారుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. కాంటాక్ట్ బేసిక్ లో పనిచేసేటటువంటి వారు అప్పుడప్పుడు ఈ రాజకీయ నాయకుడి ఇంట్లో ఇంటి అవసరాలకు సరిపడా పనులను కూడా చేయించుకుంటున్నట్లు ఆరోపణాలు వినిపిస్తున్నాయి.కొంతమంది ఈ విషయమై కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ దృష్టి సారించి జన్నారం ఐటిఐ కళాశాల అవకతవకలపై చర్చించి అవకతవకలకు కారకులైనటువంటి నాయకుడు,అక్కడ డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ప్రిన్సిపాల్,నాయకుడి కనుసన్నులో పనిచేస్తున్న ఒక కాంటాక్ట్ బేసిక్ ఉద్యోగిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.అర్హత లేని స్త్రీలను,అందులో టీచింగ్ గా తీసుకోవడంపై చర్చించి ఈ విషయమై ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కొంతమంది తమ అభిప్రాయాన్ని వెల్లిబుచ్చుతున్నారు.

# జాతీయ అవార్డు అందుకున్న కాసిపేట హెడ్ ఓవర్ మెన్ కు అభినందన సభ







**మందమర్రి,జులై14(సూర్య రేఖ)** తెలుగు సంస్కృతి సాహితి సేవా సంస్థ,తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ నేతృత్వంలో సామాజిక రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను తెలుగు సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్ జాతీయ పురస్కారం అందుకున్న కాసిపేట-1 గని ఓవర్ మెన్ నెల్లి సదయ్యను సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆదివారం వరంగల్ పట్టణంలోని రామయ్య ఫంక్షన్ హాల్ లో తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ నేతృత్వంలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో పట్టణానికి చెందిన అవార్డు గ్రహీత హెడ్ ఓవర్ మెన్ నెల్లి సదయ్యను కాసిపేట-1 గని క్యాంటీన్లో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆయనకు పూలమాల వేసి,శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి,ఏఐసిడబ్ల్యుఎఫ్ జాతీయ కార్యదర్శి అల్లి రాజేందర్ లు పాల్గొని నెల్లి సదయ్యను ఉద్దేశించి మాట్లాడుతూ..సేవ రంగంలో అత్యుత్తమ ప్రతిభను కనబరచి ప్రతిభావంతులకు అందించే అవార్డుల ప్రదానం జాబితాలో మందమర్రి పట్టణానికి చెందిన వ్యక్తి ఉండటం గర్వకారణం అని అన్నారు.సామాజిక సేవ కార్యక్రమాలలో తన వంతు కృషిగా తనకు తోచిన సహాయం చేయాలనే భావన,కష్టం వచ్చిన వారిని ఆదుకునే మనస్తత్వం ఉన్నటువంటి వ్యక్తికి ఈ సన్మానం చాలా చిన్నదిగా భావించవచ్చని కరోనా సమయంలో తన వంతుగా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించారని తెలిపారు.అలాగే ఎస్ ఎల్ బి సి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ లో మృతి చెందిన కార్మికులను కాపాడేందుకు నెల రోజులపాటు రెస్క్యూలో తన సేవను అందించనటువంటి వ్యక్తి అని,ఎప్పుడు కార్మికులకు అండగా ఉంటూ కార్మిక సమస్యల గురించి ఆలోచిస్తూ పనిలోనూ తోటి కార్మికులకు రక్షణ విషయంలో అనేక సూచనలు సలహాలు ఇస్తుంటారని తెలిపారు.రాబోవు రోజుల్లో ఆయన ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు నిరంతరంగా జరగాలని ఎప్పుడు ఆరోగ్యంగా ఉంటూ మీ శక్తి మేరకు సహాయ సహకారాలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిట్ కార్యదర్శి నాగవెల్లి శ్రీధర్,ప్రశాంత్,రమేష్,అలవాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నారం గ్రామంలో రేపు నిర్వహించే వైద్య శిబిరాన్ని సద్వినియోగించుకోవాలి

**వైద్య అధికారి డాక్టర్ రాపాక రమేష్**



**మందమర్రి,జులై14(సూర్య రేఖ)** మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొన్నారం గ్రామపంచాయతీలో రేపు (బుధవారం) నిర్వహించే వైద్య శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ రాపాక రమేష్ కోరారు.ఈ సందర్భంగా వైద్యుడు రమేష్ మాట్లాడుతూ..క్షయ వ్యాధి నివారణకై అవగాహన కల్పిస్తూ బుధవారం ఉదయం 9 గంటల నుండి 2 గంటల వరకు వైద్య శిభిరం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు.ప్రతి ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని,క్షయ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ,చికిత్స పూర్తయ్యే వరకు ప్రతినెల రూ.వెయ్యి చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు.వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని,అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అని అన్నారు.వ్యాధి నిర్ధారణ జరిగి సత్వరమే చికిత్స ప్రారంభిస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు.తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి ఎక్స్ రే,బిపి,షుగర్ హెచ్ఐవి,టిబి,హైపటైటిస్ బి,సి పరీక్షలు చేస్తామని తెలిపారు.అలాగే పొన్నారం గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి సునీత ఆధ్వర్యంలో మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో కలిసి గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా పొన్నారం హెల్త్ సెంటర్ కీ నూతనంగా విచ్చేసిన డాక్టర్ శరత్ ను గ్రామ కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్,కుమార్ పెంచాల రాజలింగు,బొజ్జ రాములు,నీలం ఆనంద్ కోలా భూషణం,నీలం రవి,మధు,అధికారులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి సునీత,ఏఈఓ ముత్యం తిరుపతి,పర్యవేక్షణ అధికారి విజయ,జీపీ సెక్రటరీ హరీష్,ఫీల్డ్ అసిస్టెంట్ గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య ఏఎన్ ఎం గ్లోరీ,హెల్త్ అసిస్టెంట్ మధు సూదన్ కుమారస్వామి కారోబార్ బానేష్ లాస్కర్ బీమాలింగ్ లు పాల్గొని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలు

**హైదరాబాద్ :** దేశంలో ఎన్నో ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. వీటిని లైఫ్‌లో ఒక్కసారైనా కూడా చూడాలని భావిస్తారు. అయితే ఒక్కో పుణ్యక్షేత్రానికి వెళ్లడానికి కష్టం. అన్నింటిని కూడా ఒక ట్రిప్‌లో పూర్తి చేయాలని అనుకుంటారు. ముఖ్యంగా ప్రముఖ పుణ్య క్షేత్రాలైన అయోధ్యతో పాటు దాని చుట్టూ ఉన్న ఆలయాలను సందర్శించాలని భావిస్తారు.అలాంటి వారికి ఐఆర్‌సీటీసీ బెస్ట్ ప్యాకేజీని అందిస్తోంది. ఈ ప్యాకేజీలో మొత్తం 17 రోజుల్లో 30 పుణ్యక్షేత్రాలను సందర్శించవచ్చు. ఈ యాత్ర జులై 25వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ టూర్‌లో అయోధ్యతో పాటు వారణాసి, ప్రయాగ్‌రాజ్, నాసిక్, రామేశ్వరం వరకు ఈ టూర్ ఉంటుంది. మొత్తం 150 మంది ప్రయాణికులతో భారత్ గౌరవ్ డీలక్స్ ఏసీ టూరిస్ట్ ట్రైన్‌లో యాత్రకు తీసుకెళ్తారు. ఈ యాత్రకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 1,15,180 ఛార్జ్ చేస్తారు. ఈ ప్యాకేజీలో ఏసీ 3 టైర్‌లో హోటల్ గదుల్లో ట్రిపుల్ షేర్ అయితే రూ. 1,15,180, డబుల్ షేర్ అయితే రూ. 1,17,975, సింగిల్ షేర్ అయితే రూ. 1,37,545 ఛార్జ్ చేస్తారు. అదే ఏసీ 2 టైర్ అయితే ట్రిపుల్ షేర్‌లో రూ. 1,37,325, డబుల్ షేర్ రూ. 1,40,120, సింగిల్ షేర్ అయితే రూ. 1,59,690 అవుతుంది.ఏసీ 1 టైర్ అయితే రూ. 1,63,585 కి ట్రిపుల్ షేర్, డబుల్ షేర్ అయితే రూ. 1,66,380, సింగిల్ షేర్ అయితే రూ. 1,85,950 అవుతుంది. అదే 5 ఏళ్ల నుంచి 11 ఏళ్ల పిల్లలకు టికెట్ ధర అయితే రూ. 1,07,615 ఐఆర్‌సీటీసీ తీసుకుంటుంది.

## రాయచోటి రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం**

**అమరావతి :** అన్నమయ్య జిల్లాలో రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పుల్లంపేట మండలం రెడ్డిచెరువు కట్టపై మామిడి లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి 9 మంది మృత్యువాత పడటంపై విచారం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో 9 మంది చనిపోయారని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నామని అధికారులు సీఎంకు తెలిపారు. రాజంపేట నుంచి రైల్వే కోడూరుకు వీరు ప్రయాణిస్తున్న సమయంలో రాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. మృతులంతా రైల్వేకోడూరు సెట్టిగుంట ఎస్టీ కాలనీకి చెందిన కూలీలని తెలియడంతో సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీ పనులకు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో మృత్యువాత పడటం బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గాయపడిన వారికి నాణ్యమైన వైద్య చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.


## తల్లికి వందనం డబ్బులు తిరిగి ఇచ్చేసిన ఓ మహిళ

పేదరికం కారణంగా ఏ విద్యార్థి చదు వుకు దూరం కాకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తల్లి వందనం పథకాన్ని అమలు చేస్తోంది. మరింత ఉన్నతంగా ఆలోచించిన ఓ మాతృమూర్తి ఆ డబ్బుల్ని బిడ్డ చదువుతున్న పాఠశాల బాగుకే విని యోగించాలని తిరిగి ఇచ్చేశారు. ఈ ఆదర్శ ఘటన గార మండలం కళింగ పట్నం - మత్స్యలేశం ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో జరిగింది. గ్రామానికి చెందిన ఓ మహిళ తన కుమారుడు స్థానిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్నాడు. ఆమెకు తల్లి వందనం పథకం కింద ప్రభుత్వం రూ. 13 వేలు ఇచ్చింది. ఆ మొత్తానికి మరో రూ. 2 వేలు కలిపి మొత్తం రూ. 15 వేలు పాఠశాల అభివృద్ధికి వినియోగించాలని తిరిగి ఇచ్చేశారు. 'ప్రభుత్వం మా అబ్బాయి చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు సమ కూరుస్తోంది. ఏకరూప దుస్తులు, బూట్లు ఇచ్చింది. మధ్యాహ్నం భోజనం పెడుతు న్నారు. అవి చాలు. ఈ డబ్బులు అవ సరం లేదు. పాఠశాల అభివృద్ధికి వాటిని వినియోగించండి' అని ఈ నెల 10న పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం అనంతరం ప్రధానోపాధ్యాయుడు సుధీరకు అందజే శారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కెర్లు కొడుతోంది.

## కేసులు మీద కేసులు

**తిరుపతి :** ప్రభుత్వ అండదండలతో రెచ్చిపోతారా?! విచ్చలవిడిగా కేసులు పెడతారా?! మీరు మాపై కేసు మీద కేసు రాస్తే? మేం తప్పక ఇస్తాం రివర్స్ డోసు అంటున్నారు వైసీపీ నేతలు. చట్టబద్ధంకాని కేసులను చట్టబద్ధంగానే తేల్చుకుంటామంటూ సవాల్ చేస్తున్నారు. ప్రైవేట్ కేసులు వేసి ఓవైపు ప్రభుత్వం, మరోవైపు అధికారుల పని పడతామంటున్నారు?! అసలింతకీ ఈ ప్రైవేట్ కేసులంటే ఏంటి?? వాటి ఇంపాక్ట్ ఎలా ఉంటుంది?? ఇదే అంశం ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.

# ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రంపై స్టే.. పిటీషన్ విచారణకు సుప్రీంకోర్టు ఆమోదం



న్యూఢిల్లీ: ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం రిలీజ్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ స్టేను సవాల్ చేస్తూ ఇవాళ చిత్ర నిర్మాతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అత్యవసరంగా తమ పిటీషన్‌పై విచారణ చేపట్టాలని కోరారు. అయితే ఆ సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. బుధవారం లేదా మరుసటి రోజు.. ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రం స్టేపై విచారణ జరపనున్నట్లు జస్టిస్ సూర్య కాంత్, జోయ్‌మల్యా బగ్చీతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. ఉదయ్‌పూర్ ఫైల్స్:కన్నయ్య లాల్ టేలర్ మర్డర్ టైటిల్‌తో ఈనెల 11వ తేదీన సినిమాను రిలీజ్ చేయాలని భావించారు. వాస్తవానికి ఆ సినిమాకు సీబీఎఫ్‌సీ సర్టిఫికేట్ వచ్చింది. కానీ ఆ ఫిల్మ్‌ను ప్రదర్శించరాదు అని ఢిల్లీ హైకోర్టు రిలీజ్‌పై స్టే ఇచ్చింది. సినిమాను పర్మనెంట్‌గా బ్యాన్ చేయాలని కోరుతూ కొందరు అభ్యరిస్తున్నారని, దీనిపై కేంద్రం నిర్ణయం తీసుకోవాలని, అప్పటి వరకు ఉదయ్‌పూర్ ఫైల్స్ చిత్రాన్ని రిలీజ్ చేయకుండా స్టే ఇస్తున్నామని ఢిల్లీ హైకోర్టు జూలై 10వ తేదీన కోర్టులో పేర్కొన్నది. సమాజంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేయాలని హైకోర్టు అభిప్రాయపడింది. జామియత్ ఉలామా ఇ హింద్ అధ్యక్షుడు, దారుల్ ఉలూమ్ దియోబాండ్ ప్రిన్సిపాల్ మౌలానా అర్షద్ మదాని ఫిల్మ్‌పై బ్యాన్ విధించాలని తన పిటీషన్‌లో కోరాడు. జూన్ 26వ తేదీన రిలీజైన ట్రైలర్‌లో అభ్యంతరకరమైన డైలాగ్‌లు ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొన్నాడు. పిటీషనర్ల కోసం జూలై 9న చిత్రాన్ని ప్రదర్శించాలని హైకోర్టు తన తీర్పులో నిర్మాతలను ఆదేశించింది. ఉదయ్‌పూర్‌కు చెందిన టేలర్ కన్నయ్య లాల్‌ను 2022 జూన్‌లో మర్డర్ చేశారు. మొహమ్మద్ రియాజ్, మొహమ్మద్ గౌస్ ఆ హత్య చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మహమ్మద్ ప్రవక్తపై బీజేపీ నేత నుపుర్ శర్మ చేసిన వ్యాఖ్యలకు చెందిన అంశాన్ని కన్నయ్య లాల్ తన సోషల్ మీడియాలో షేర్ చేసిన నేపథ్యంలో అతన్ని హతమార్చారు. ఎన్ఐఏ పోలీసులు ఈ కేసు విచారిస్తున్నారు. యూఏపీఏ కింద నిందితులపై కేసు పెట్టారు. జైపూర్‌లోని ఎన్ఐఏ కోర్టులో ఈ కేసు పెండింగ్‌లో ఉన్నది.



# కిరణ్ అబ్బవరం బర్త్ డే స్పెషల్ .. అంచనాలు పెంచిన గ్లింప్స్

టాలీవుడ్‌లో హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా వైవిధ్యమైన సినిమాలు చేస్తున్న హీరో కిరణ్ అబ్బవరం. రాజావారు రాణిగారు సినిమాతో తెలుగుతెరకు పరిచయం అయిన ఈ కుర్ర హీరో మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్నాడు. ఇక ఆ తరువాత ఏడాదికి నాలుగైదు సినిమాలు రిలీజ్ చేయడం మొదలుపెట్టాడు. అయితే కిరణ్ సినిమాల్లో కొత్తదనం లేదని ప్రేక్షకులు పలు విమర్శలు చేశారు. దాంతో తాను చేసిన తప్పేంటో తెలుసుకున్న కిరణ్ ఒక ఏడాది గ్యాప్ తీసుకొని.. లుక్, కథ అన్ని మార్చి క సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ విజయాన్ని అందుకోవడంతో కిరణ్ వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులని అలరించే ప్రయత్నం చేస్తున్నాడు. ఇప్పటికే – ర్యాంప్ సినిమా సెట్స్ మీద ఉండగా.. ఇటీవల మరో సినిమాను ప్రకటించాడు. . రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు బేబీ డైరెక్టర్ సాయి రాజేష్ కథను అందిస్తున్నాడు. ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ సినిమాకు చెన్నై లవ్ స్టోరీ అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఇందులో గౌరీ ప్రియ హీరోయిన్ గా నటిస్తుంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ఒక చిన్న గ్లింప్స్ విడుదల కాగా, ఆ గ్లింప్స్ తోనే మణిశర్మ సినిమాపై అంచనాలు పెంచాడు. ఇక ఈ రోజు కిరణ్ అబ్బవరం బర్త్ డే సందర్భంగా కె ర్యాంప్ సినిమాకి సంబంధించి గ్లింప్స్ విడుదల చేశారు. ఈ గ్లింప్స్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇందులో కిరణ్ బాడీ లాంగ్వేజ్, స్టైల్ చూస్తుంటే మూవీ మంచి హిట్ సాధించడం ఖాయం అంటున్నారు. గ్లింప్స్ ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది.

# సినీ ఇండస్ట్రీలో మరో విషాదం..! అలనాటి నటీమణి సరోజాదేవి కన్నుమూశారు..



వెండితెరను ఏలిన అలనాటి నటీమణి సరోజాదేవి కన్నుమూశారు. బెంగళూరులోని తన నివాసంలో సరోజాదేవి తుదిశ్వాస విడిచారు. ఎన్టీఆర్, ఎంజీఆర్, ఏఎన్నార్‌తో నటించారామె.. కన్నడ, తెలుగు, తమిళ, మలయాళం, హిందీ భాషల్లో 200 సినిమాలకుపైగా సరోజాదేవి నటించి మెప్పించారు. 1938 జనవరి 7న సరోజాదేవి జన్మించారు. సరోజా దేవి 1955లో 'మహాకవి కాళిదాస' చిత్రం ద్వారా నటనా రంగ ప్రవేశం చేసింది. ఆ సమయంలో ఆమెకు 17 సంవత్సరాలు. పద్మశ్రీ, పద్మభూషణ్ పురస్కారాలు సరోజాదేవిని వరించాయి. బడిపంతులు, భూకైలాస్, సీతారామ కల్యాణం, కష్టసుఖాలు వంటి సూపర్‌హిట్ సినిమాల్లో ఆమె నటించారు. జగదేకవీరుని కథ, ఇంటికి దీపం ఇల్లాలే, పవిత్ర ప్రేమ, శ్రీకృష్ణార్జున యుద్ధము, దానవీర శూర కర్ణ, ఆత్మబలం వంటి సినిమాలతో ఆమె ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయారు. సరోజాదేవి మరణం పై టాలీవుడ్ సెలబ్రెటీలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సరోజాదేవి 1967లో హర్షను వివాహం చేసుకుంది. ఆమె భర్త 1986లో మరణించారు. ఇప్పుడు సరోజాదేవి అంత్యక్రియలు ఆమె భర్త హర్ష సమాధి పక్కనే జరగనున్నాయి.సరోజాదేవికు 87 సంవత్సరాలు. ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. సరోజా దేవి కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత వ్యాధులతో బాధపడుతోంది. ఆమె ఆరున్నర దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమలో ఉన్నారు.



# ఆ సినిమా కోసం కేవలం పది రోజుల్లో పది కిలోల బరువు తగ్గిన శింబు

తమిళ సినీ పరిశ్రమలో తన టాలెంట్‌తో ఎంతగానో ఆకట్టుకుంటున్న నటుడు శిలంబరసన్ అలియాస్ శింబు. కొన్నేళ్ల క్రితం వరకూ వ్యక్తిగత వివాదాలతో, కెరీర్ లో అంతగా ఎదగలేకపోయాడు. ఇప్పుడు మాత్రం తన దృష్టి అంతా సినిమాలపై ఉంచుతూ చాలా డెడికేషన్‌తో వైవిధ్యమైన సినిమాలు చేస్తున్నాడు. తాజాగా శింబు, పేరున్న దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నాడు. గతంలో ధనుష్‌తో కలిసి వడ చెన్నై వంటి కల్ట్ క్లాసిక్‌ను తెరకెక్కించిన వెట్రిమారన్, అదే బ్యాక్‌డ్రాప్‌తో శింబు కోసం కొత్త కథను సిద్ధం చేశాడు. ఈ సినిమా కోసం వెట్రిమారన్, వడ చెన్నై రైట్స్‌ను కూడా ధనుష్ నుంచి అధికారికంగా తీసుకున్నట్లు సమాచారం. ఇందులో ఆసక్తికర అంశం ఏంటంటే, ఈ సినిమాలోని పాత్ర కోసం శింబు కేవలం 10 రోజుల్లో 10 కిలోల బరువు తగ్గాడు! ఇప్పటికే 'థగ్ లైఫ్'లో నాజూకు లుక్‌లో కనిపించిన శింబు, ఇప్పుడు వెట్రిమారన్ సినిమాలో మరింత బక్కగా కనిపించనున్నాడట. పాత్ర డిమాండ్ చేయడంతో శింబు కష్టపడి బరువు తగ్గాడు. శింబు బరువు సినిమాలోని పాత్రల కోసం తరచుగా మారుతూనే ఉంటుంది. కొన్ని పాత్రల కోసం బరువు పెరిగితే, మరికొన్నింటి కోసం బరువు తగ్గుతాడు. ఉదాహరణకు, 'మానాడు' సినిమా కోసం దాదాపు 30 కేజీల బరువు తగ్గాడు. మరొక సినిమా కోసం 13 కేజీలు తగ్గినట్టు సమాచారం.. అయితే, కొన్ని పాత్రల కోసం బరువు పెరిగే అవసరం కూడా ఉంటుంది, ఉదాహరణకు, 'అన్బానవన్ అసరాదవన్ అడంగదవన్' సినిమాలో ఒక వృద్ధుడి పాత్ర కోసం బరువు పెరిగారు. ఇప్పుడు వెట్రిమారన్ సినిమా కోసం ఏకంగా 10 కేజీల బరువు తగ్గాడు. చిత్రంలో శింబు పాత్ర అత్యంత నేచురల్‌గా ఉంటుందట. ఇంతకుముందు 'వడ చెన్నై 2' ధనుష్‌తో చేయాలని భావించిన వెట్రిమారన్, అది కుదరకపోవడంతో కొత్త కథను తీసుకుని, శింబుతో సినిమాను తెరకెక్కించబోతున్నాడు. ఇందులో మరో విశేషం ఏంటంటే, 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ కూడా ఈ చిత్రంలో ఓ కీలక పాత్ర పోషించనున్నాడు. ఈ సినిమాకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే రానుండగా, సెట్స్‌పైకి ఈ నెలాఖరులోపే వెళ్లే అవకాశం ఉంది. వచ్చే ఏడాది వేసవిలో సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తోంది.



# కుందనపు బొమ్మలా రెజీనా..

అందాల ముద్దుగుమ్మ రెజీనా కసాండ్రా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే, పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో తెలుగులో మంచి క్రేజ్ సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఈ బ్యూటీ తాజాగా, నులక మంచంతో బ్రౌన్ కలర్ లంగావోనీలో ఉన్న ఫొటోలను అభిమానులతో పంచుకుంది. ఇవి అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. బ్యూటీ రెజీనా కసాండ్రా గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈ బ్యూటీ సొంతం. 2012లో శివ మనసులో శృతి సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు, మొదటి సినిమాతోనే మంచి ఫేమ్ సంపాదించుకుని, సైమా ఉత్తమ తొలి చిత్ర నటిగా అవార్డు అందుకుంది. ఇక ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు ప్రతి ఒక్కరు ఫిదా అయిపోయారు. అంతలా తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఈ సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మకు చాలా సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. దీంతో రెజీనా, రోటీన్ లవ్ స్టోరీ, పిల్లానువ్వు లేని జీవితం, సుబ్రహ్మణ్యం ఫర్ సేల్, పవర్, వంటి చాలా సినిమాల్లో నటించింది. ముఖ్యంగా పిల్లా నువ్వు లేని జీవితం మూవీతో విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. ఇక తెలుగులో సందీప్ కిషన్‌తో పలు సినిమాలు చేసింది. అయితే ఈ క్రమంలోనే ఈ బ్యూటీ ఈ హీరోతో ప్రేమలో ఉన్నట్లు అనేక వార్తలు వచ్చాయి. కానీ వీటన్నింటిని సందీప్ కిషన్ కొట్టిపారేస్తూ.. తాము మంచి స్నేహితులం అంటూ క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయినప్పటికీ రూమర్స్ మాత్రం ఆగడం లేదు. రెజీనా కసాండ్రా ప్రస్తుతం తెలుగులో ఎక్కువ సినిమాలు చేయకపోయినప్పటికీ, కోలీవుడ్‌లో మాత్రం వరసగా ఆఫర్స్ అందుకుంటూ బిజీగా గడుపుతున్నట్లు సమాచారం. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం బుల్లితెర డ్యాన్స్ షో ఢీలో జడ్జ్‌గా వ్యవహరిస్తుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా, బ్రౌన్ కలర్ లంగావోనీలో, నులక మంచం వద్ద అందంగా పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. ఇవి నెటిజన్స్‌ను తెగ ఆకట్టుకుంటున్నాయి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,